VISALAANDHRA VIJAYAWADA--Phone No 376

రిజిష్టరు నెం. 6097. 4 పేజీలు ఒక అణా

నేడే చూడండి

భరణీవారి

చండీరాణి

దర్శకత్వం: భానుమతి

విశాలాంధ్ర

సంపుటి 2 ★ విజయవాడ: శనివారం; సెప్టెంబరు 19, 1953 ★ సంచిక 185

ఆదివారం సంచికలో....

* గోదావరి పొంగింది (కథ)
* వాస్తవిక చలన చిత్రాలు: విభిన్న దృక్పథాలు
* ప్రాచీనాంధ్రుల స్వాతంత్ర్య పోరాటాలు
* పాటిలేని అక్కన్న మాదన్నల రాజనీతి చతురత
* నవదైవాలో నిరక్షరాస్యతా నిర్మూలన
* సంస్కృతిపేటు మన దేశంలో అమెరికనుల 'బోను'
* కట్టడు మెరుకులకోసం వచ్చిన బెంగాల్ ప్రజల అవస్థ
* వరద ప్రమాదాలకు లోనయిన పీఠాపురం రాష్ట్ర పరిస్థితి

గేయాలు, తదితర వ్యాసాలు

జాతీయప్రయోజనాల కనుగుణ్యంగా మన విదేశాంగ విధానం

వరద బాధితులకు సహాయ కార్యక్రమం

సక్రమంగా అమలు జరగాలంటే ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల సహకారం గైకొనాలి

ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ తీర్మానం

విజయవాడ, సెప్టెంబరు 17

గోదావరి వరదబాధితులకు సహాయ కార్యక్రమం జయప్రదం కావాలంటే, ప్రభుత్వం తన పాత బురాక్రటిక్ పద్ధతులలో గాక, ప్రజాసంఘాల, ప్రజాప్రతినిధుల సహకారంతో సహాయ కార్యక్రమం అమలుజరపాలని ఆంధ్ర కమ్యూనిస్టు కమిటీ ఒక తీర్మానంలో కోరింది.

ఆంధ్ర కమ్యూనిస్టు కమిటీ నిన్నటి సమావేశంలో ఆమోదించిన యీ తీర్మానాన్ని నేడు సెక్రటేరియట్ విడుదల చేసింది. తీర్మానం పూర్తి పాఠం యీ క్రింది విధంగా వుంది:

ఇటీవల సంభవించిన గోదావరి వరదల వల్ల పంటలు, కొంపలు, పశువులు, ఆహారపదార్థాలు, అవసర వస్తువులు, వృత్తి పరికరాలు పోయి, అపారనష్టకష్టాలకు పాల్పడిన ప్రజానీకానికి రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ తన గాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేస్తోంది. సకల సంపదలు కోల్పోయి నిరాశ్రయులు కావడమే గాక వరదల వల్ల ప్రాణనష్టం కూడా సంభవించి, ఆప్తులను బంధువులను కోల్పోయిన కుటుంబాలకు ఈ కమిటీ ప్రత్యేకంగా విచారాన్ని, సానుభూతిని తెలియజేస్తోంది.

మహావిపత్తులకు లోనైన కోటి ప్రజల సహాయానికివచ్చి, ఆదుకొని, అనేకవిధాల సహాయ కార్యక్రమాలు సాగించిన ప్రజానీకానికి, విరాళాలిచ్చిన దాతలకు, సేవాతత్పరత రుజువు చేసుకొని సహాయాన్ని సమకూర్చి బాధితులకందించిన సంస్థలకు ఈకమిటీ అభినందనాలు అందజేస్తున్నది.

లక్షలాది ప్రజానీకం సర్వస్వాలు కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్నందున ఇంకను విరివిగా సహాయ కార్యక్రమం కొనసాగించవలసిందిగా ప్రజానీకానికి ఈ కమిటీ విజ్ఞప్తి చేస్తోంది.

విచారణ జరపాలి

వరదవల్ల ఇంతటి ప్రమాదం సంభవించడానికి పి. డబ్ల్యు. డి; రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణమని అచ్చటి ప్రజానీకం గట్టిగా అభిప్రాయపడుతోంది. గాన వరద ప్రమాదకారణాలను, అధికారుల కర్తవ్య నిర్వహణను గురించి ప్రభుత్వం విచారించి తగు చర్యలు తీసికోవలసిన అవసరం ఉందని ఈ కమిటీ అభిప్రాయపడుతున్నది.

ప్రస్తుతము ప్రభుత్వం సాగించే సహాయ కార్యక్రమం వరద బాధితుల పునరావాసమునకు తగినవిధంగా లేదని, సహాయకార్యక్రమం అమలుజరపడంలో బురాక్రటిక్ బంధనలు వెంటాడకుండా ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని అభిప్రాయి పడుతోంది. ఇంట్లు కట్టుకునే మధ్యతరగతి ప్రజానీకానికి అప్పు లివ్వడంలో అసాధ్యమైన హరతులు కొరకు ఎదురుచూచి ఆలస్యం చెయ్యకుండా, స్వంతపూచీలపైనే అప్పులు త్వరగా మంజూరు చెయ్యాలి. వ్యవసాయానికి, ఇతర వృత్తివారలకు వృత్తి సాగించేదానికి అవసరమైన పెట్టుబడికూడా స్వంత పూచీపైనే త్వరగా మంజూరు చెయ్యాలి. మేటలు వేసిన భూములలో మేటలు తీయించడానికి పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించి యంత్ర సహాయంతో త్వరగా పూర్తి చెయ్యాలి.

పునరావాస కార్యక్రమ విజయం ప్రధానంగా ప్రభుత్వ సహాయ కార్యక్రమంపైనే ఆధారపడి ఉందని ఈ కమిటీ అభిప్రాయపడుతూ నిరంకుశ లంచగొండి ఉద్యోగులపైనే ఆధారపడక. ప్రజా సంఘాల ప్రజాప్రతినిధుల సహకారం పొందుతూ వారి సలహాలు పాటించుతూ ఉన్న ప్పుడే దెబ్బతిని పోయిన వ్యవసాయం, జీవిత తదితర వృత్తులు పునరుద్ధరించడం సాధ్యమౌతుందని, ఇంత్లసమస్యకూడా పరిష్కారమౌతుందని ప్రభుత్వాన్ని ఈ కమిటీ హెచ్చరించుతోంది.

ప్రజానీకం తాము తోడ్పడంతో పాటు ప్రభుత్వ తోడ్పాటు అందే విధంగా సంఘటిత కృషి చెయ్యాలని ఈకమిటీ ప్రజలకు విజ్ఞప్తిచేస్తున్నది.

శ్రీ త్రివేదితో తిమ్మారెడ్డిగారి చర్చ

ఆంధ్రలో మంత్రివర్గ నిర్మాణసమస్యపై

మద్రాసు, సెప్టెంబరు 15

లోక్‌పార్టీ నాయకుడు శ్రీతిమ్మారెడ్డి గారు నిన్న ఉదయం త్రివేదిని కలుసుకుని సంభాషించారు. ఆంధ్ర మంత్రివర్గ నిర్మాణ సమస్యలను గూర్చి చర్చించినట్లు తెలుస్తున్నది. (వి వి)

విభజనసంఘ సమావేశం

పోలీసుశాఖపై చర్చ

మద్రాసు, సెప్టెంబరు 17

విభజనసంఘం ఈనెల పోలీసుశాఖ విభజనగూర్చి చర్చించింది.

త్రివేది అనధికార అధికార సలహా సంఘం ఈనెల సాయంత్రం సమావేశమైంది. (వి. వి)

ప్రజాసభ సమావేశ సమాప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

ప్రజాసభ నేడు కాలనిర్ణయం లేకుండా వాయిదా వేయబడింది.

అమెరికాకు విమానాలు, వైమానికులకన్నా ఎక్కువగా ఆటం బాంబులున్నాయట.

రూపొందించాలని ప్రజాసభలో ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ అభ్యర్థన

భారత విదేశాంగ విధానంపై ప్రజాసభలో చర్చలు

["విశాలాంధ్ర" విలేఖరి]

న్యూఢిల్లీ; సెప్టెంబరు 17

"ప్రపంచంలో సుస్థిర శాంతిస్థాపనా ప్రయత్నాలలో, పట్టీపట్టనట్లు గాకుండా, భారత జాతీయ ప్రయోజనాలకు అనుగుణ్యంగా ధైర్యంగా భారత ప్రధాని ముందుకు సాగిపోవాలి" అని నేడు ప్రజాసభలో కమ్యూనిస్టుపార్టీ ఉపనాయకుడు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ ఉద్ఘాటించారు.

దారిద్ర్యం, అనారోగ్యం, నిరుద్యోగం లాంటి తన అంతరంగిక సమస్యలను పరిష్కరించుకున్నపుడే భారత దేశ విదేశ విధానం జయప్రదం కాగలదని ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుడు ఆచార్య కృపలానీ అన్నారు. శ్రీ నెహ్రూ విదేశాంగ విధానంపై చర్చ ప్రారంభించుతూ ఉపన్యసించిన పిదప కృపాలానీ మాటాడుతూ ఇంకా ఇలా అన్నారు:

"లేని పక్షంలో మనం అంతర్జాతీయ రంగస్థలంలో మాత్రమే ఆడుతున్నట్టవుతుంది."

"ప్రజాతంత్ర కూటములనుండి, ప్రజల కూటములనుండే వాటినుండి" దూరంగా వుంటున్నందుకు భారతదేశ విదేశ విధానాన్ని కృపలానీ ప్రశంసించారు.

భారత విదేశాంగా విధాన ప్రధాన సూత్రాలతో తాను ఏకీభవించుతున్నానని, ఆ సూత్రాలలో ఒకటి "ప్రపంచ శాంతిని కోరడం" అనీ కృపలానీ అన్నారు. భారతదేశం తటస్థంగా ఉండటానికి బదులు శాంతి దౌత్య భారం మోసుకొన్నదని కృపలానీ విమర్శించారు.

కాశ్మీర్ సమస్యను గురించి ఆచార్య కృపలానీ ఇలా అన్నారు:

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ నిర్వహణకు భారతదేశం ఇచ్చిన హామీ కాశ్మీర్ భారతీయులకూ, కాశ్మీరేతర భారతీయులకూ మధ్య కుదిరిన ఒప్పందం. భారతదేశం తానొక్కటే ప్రకటించిన హామీ. అందుచే పాకిస్తాన్ ప్రధాని ఇచ్చటికి వచ్చి కాశ్మీర్‌లో ప్లెబిసైట్ సమస్యను చర్చించడం, ఈ విషయంలో సంబంధంలేని వారు జోక్యం కలుగజేసుకోడమే.

విదేశాల సహాయాల విషయం విమర్శించుతూ "మనకు స్వాతంత్ర్యం వచ్చాక మనకాళ్లు చల్లబడ్డాయని భయపడుతున్నాను. బ్రిటిషు వాళ్ళను వెళ్ళిపొమ్మని ఎట్టి సాయుధబలంలేకుండానే చెప్పుకోలిగాం. కాని మనదేశ చిత్రపటంపైనల్లమరకలుగావున్న స్థావరాలకు చెందిన విదేశస్థులకు ఈమాట చెప్పలేకపోయాం" అనికృపలానీ విమర్శించారు. కొంతకాల వ్యవధి నిర్ణయించి ఆలోగా భారతదేశంలోని విదేశ పరిపాలకులు వెళ్ళిపోవలసిందిగా ఆదేశించాలని కృపలానీ కోరారు.

కామన్వెల్తులో భారతదేశం ఎందుకు ముడిపెట్టుకొని వుండాలో తనకు బోధపడటంలేదనీ, కామన్వెల్త్ సభ్యులచేతిలో భారతదేశం అనేక అవమానాలకు గురి అయిందనీ కృపలానీ హెచ్చరించారు.

ప్రజాసభలో కమ్యూనిస్టుపార్టీ ఉపనాయకుడు హిరేన్ ముఖర్జీ శాంతికి భారతదేశం చేసిన కృషిని అభినందిస్తూ ఇలా అన్నారు:

హిరేన్ ప్రసంగం

కొరియా యుద్ధ విరమణకు ప్రపంచ శాంతి కాముక ప్రజలుచేసిన ప్రయత్నాలలో, ప్రధాని నెహ్రూ నాయకత్వాన భారతదేశం యొక్క కృషి గణనీయమైనది. ఇందుకు నా హార్దిక మోదాలు ప్రకటిస్తున్నాను. ప్రపంచప్రజలలో సుస్థిర శాంతిపట్ల ఆశక్తి ఉత్పన్నమైనదని ఉత్సాహపడుతున్నాను. శాంతిసాధనకు భారతదేశం చేసినకృషికి చిహ్నంగానే శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఐక్యరాజ్య సమితికి అధ్యక్షురాలిగా ఎన్నుకోబడింది.

ప్రపంచ పరిస్థితులలో అతిముఖ్యమైన ఘట్టంలో ఆసియా యీ నూతన బాధ్యతను స్వీకరిస్తోంది. ఈ సందర్భంలోనే కొరియా రాజకీయసభలో ఇండియాకు సభ్యత్వం నిరాకరించుట ద్వారా అమెరికా మనదేశంపై వేసిన మొట్టికాయలు మాత్రం మనం గుర్తుంచుకోవాలి. ఏపరిస్థితులలోనైనా ఆసియాలో కమ్యూనిస్టు వ్యతిరేకతకు నమూనాగా మన దేశాన్ని తయారుచేయదలచిన అమెరికా ఆటలను మనం అరికట్టాలి. కొరియాలో సంపూర్ణశాంతిస్థాపనకై జాతీయ ప్రజాతంత్రాలతో సహా విదేశ సేనలన్నింటినీ కొరియానుండి తరలించడం, ఐక్య ప్రజాతంత్ర కొరియా రిపబ్లిక్ అవతరణ-యీ లక్ష్యాలన్నీ సాధించేవరకు మనం విశ్రాంతి తీసుకోరాదని హెచ్చరిస్తున్నాను.

మన యీ కృషిలో అవరోధాలు కల్పిస్తోంది ఒక్క అమెరికాయేగాదనీ, మరో దేశంకూడా వుందనీ మనం జ్ఞాపకముంచుకోవాలి. అమెరికా నాయకుడినదే బ్రిటిష్ సామ్రాజ్యం మన జాలదని ట్రూమన్‌తో చర్చిల్ చెప్పిన విషయం, దీనినను సరించే బ్రిటిష్ విదేశాంగ విధానం రూపొందించబడుతోందన్న విషయం కూడా మనం జ్ఞాపకముంచుకోవాలి.

దురదృష్టవశాత్తూ మన ప్రభుత్వం దీనిని గుర్తించినట్లు కన్పడదు. మధ్య ప్రాచ్యంలోను, టునీషియా, మొరాక్కో, ఈజిప్టు, మలయాలాంటి దేశాలలోను ప్రస్తుత అశాంతికి కారణం బ్రిటిష్ సామ్రాజ్యవాదం కాదా? కాని బ్రిటిషు కామన్‌వెల్తు పట్ల మన ప్రభుత్వానికి ప్రమాదకరమైన భ్రమలున్నాయి.

కాశ్మీరు సమస్య

తరువాత కాశ్మీరు సమస్యను ప్రస్తావించి ప్రొఫెసర్ ముఖర్జీ యిలా అన్నారు;

కీలక ప్రాంతమైన కాశ్మీరులో విదేశీ ఏజెంట్ల చర్యలను మనం కనిపెట్టి వుండాలి. ఒక్క కాశ్మీరులోనేగాదు, భారతదేశంలోకూడా వందలాది శ్వేత జాతులవారు ఒకే దేశాన్నుండి వస్తున్నారు. విద్యార్థులమనీ, ప్రయాణీకులమనీ, విద్యావేత్తలమనీ, ఇలా రకరకాల పేర్లతో వారు కుప్ప తిప్పలుగా మన దేశం వస్తున్నారు. ఇచట తిష్ఠవేస్తున్నారు. వీరంతా తిన్నయింటి వాసాలు లెక్కబెట్టేబాపతు.

కాని మరోవైపున అఖిలభారత కిసాన్ మహాసభకు రాగోరిన ఇటలీ పార్లమెంటు సభ్యుణ్ణి, మరో చైనా సోవియట్ ప్రతినిధినీ, వారు 'అవాంఛనీయ' వ్యక్తులని పేరుపెట్టి, మన దేశం రాకుండా అనుమతి నిరాకరించింది ప్రభుత్వం. రెండో వైపున శ్వేతజాతి పెద్దమనుష్యులు బందల కేలసంఖ్యలో ఇండియాకు రావడానికి మన ప్రభుత్వం అనుమతిస్తున్నది. హిమాచల ప్రదేశ్‌లో చాంబా అను ప్రాంతంలో అమెరికన్లు తాము వెళ్ళిన ప్రతి ప్రదేశాన్ని, చూచిన ప్రతి బ్రిడ్జిని ఫోటోతీసారు. ఈ విషయంలో మన ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోవలేదు. దీనికితోడు మనదేశంలోని మతోన్మాదులు కాశ్మీర్ విషయంలో విదేశ సామ్రాజ్యవాదుల కక్షలకు, కూటములకు దోహదమిస్తున్నారు. కాశ్మీరులో నిరంకుశ కాన్సు భూసంస్కరణల తంతును ఎలా అమలు జరిపింది పటేల్ కమిటీ నివేదిక తెలియజేస్తోంది. కాశ్మీరుప్రజలభిమానాలను చూరగొనాలంటే, జమ్మూ ప్రభుత్వం తక్షణం ఆర్థిక, రాజకీయ సంస్కరణలు ప్రారంభించాలి. నిరుద్యోగాన్ని నిర్మూలించాలి. కాశ్మీరులో ఐక్యరాజ్యసమితి పరిశీలనకు తక్షణం వుపసంహరించాలని మనం యిక్కడే, యిప్పుడే డిమాండుచేయాలి.

"మీ పరిశీలకులను యిక మా దేశంలో ఒక్క క్షణంకూడా సహించం. వారిని వెంటనే ఉపసంహరించండి" అని మనప్రధాని వి.రా.సు.కు వ్రాయాలి. ఇవన్నీ మన ప్రధాని అతిశయోక్తులంటారు. కాని బక్షీ గులాంమహమ్మద్, వి. రా. సు. పరిశీలకుల చర్యలను బహిరంగంగా ఖండించారు. కాశ్మీర ప్రజా రితంతో వారు లగాట మాడుతున్నారని ఆయన నిందించాడు."

తరువాత చైనాపట్ల ప్రధానమంత్రి నెహ్రూకి హార్దం ప్రకటిస్తూ, ప్రొఫెసర్ ముఖర్జీ లోగా భారత అధ్యక్షునికి అధికారపత్రాలు సమర్పించే సందర్భములో అమెరికా రాయబారి ఆడిన మాటలను గుర్తుచేశారు. అలాంటి ప్రసంగాలు యికపై జరగకుండా చూడవలసిందిగా ఆయన నెహ్రూను అభ్యర్థించారు.

అనంతరం నేపాల్‌తో భారత దేశానికున్న సంబంధాల విషయం ప్రస్తావించి హిరేన్ ముఖర్జీ యిలా అన్నారు.

అమెరికాతోనేమనస్వామ్యం?

నేపాల్ విషయంలో మాత్రం మన పేరు కళంకితమైనదనే చెప్పాలి.

"టటింగ్స్ ప్రకటనగాని, లండన్ టైమ్సు పత్రిక సంపాదకీయ వ్యాఖ్యలుగాని, యు. సి. పోలీసు రిపోర్టులుగాని - వీటినిబట్టి చూచినా, లేదా భారత భూభాగంగుండా నేపాలీ సైనికులు వెళ్ళడాన్ని అనుమతించడం చూచినా - యిదంతా నేపాల్‌లో ఏదో కమ్యూనిస్టు కల్లోలముందనీ, దానిని నివారించడమే ఇండియా వుద్దేశ్యమనీ చెబుతున్నారు. ఇది ఎంతవరకు సమంజసం? వియత్నామ్‌లో కమ్యూనిజాన్ని అణచేందుకు ఉక్కూ వెచ్చిస్తున్నామనే అమెరికా దాడనకు, దీనికి భేదం ఏముంది?

బొంబాయి నుండి వెలువడే 'కామన్స్' అనే వాణిజ్యసంస్థల పత్రిక భూట్నుండు మునిసిపల్ ఎన్నికల్లో కమ్యూనిస్టుల విజయాన్ని ప్రభుత్వం తీవ్రంగా యోచించాలని సూచించింది. అంటే దీనిఅర్థం ఏమిటి? ఇతరపార్టీలు అధికారంలోకి రాకుండా చేయడమే ప్రభుత్వ వుద్దేశ్యమా? అని ప్రశ్నిస్తున్నాను.

మలయా వెళ్ళే బ్రిటిష్ విమానాలు నికోబార్‌లో ఆగటానికి మన ప్రభుత్వం అంగీకరించింది ఇప్పుడు శాశ్వత ఒడంబడిక కోసం బ్రిటిషు ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. బ్రిటిషువారి యుద్ధ ప్రయత్నాలకు మన భూభాగం ఎందుకు వినియోగపడాలి, "మలయా నుంచి బ్రిటిషు సైనికులను వుపసంహరిస్తే, మన బాంకీలగతి ఏమిటి?" అని 1952 లో బ్రిటిషు లేబర్‌పార్టీ సభ్యుడు వుడ్రోవైట్ అన్న మాటలు యీ సందర్భంలో గుర్తు చేస్తున్నాను. బ్రిటిషు సామ్రాజ్యవాదుల కలల విధానం యొక్క ధ్యేయం యిదే. అలాంటివారితో నేమన ప్రధాని సుహృద్భావ సంబంధాలు నెలకొల్పుకోవాలంటున్నారు.

ధైర్యం వహించండి!

దక్షిణాఫ్రికాపై నెహ్రూ ప్రకటనలకు బ్రిటిష్ టన్ అభ్యంతరం చెప్పడం, విదేశ పెట్టుబడులను బెంగల రామారావు ఆహ్వానించడం, పెనాంగ్‌లో మన సైనికులు దిగడానికి మలయా అధికారులు అనుమతించకపోవడం, నెహ్రూకు స్మట్సు తో పోల్చి కామన్ వెల్తు పేరు మార్చడం, జవర్‌లాల్ జీజీతో నెహ్రూ భేటీ, వీటన్నిటినీ బట్టి మనం బ్రిటిషు సామ్రాజ్యవాదుల బ్రిటిష్ బలగాలకు మధ్యదళారులమా? అని సందేహం కలుగుతుంది. మన ప్రధాని పెద్ద పెద్ద కబుర్లు ఎన్నో చెబుతారు. కాని కెన్యా సమస్యను ఐ. రా. సు. కు ఎందుకు నివేదించలేదని నేనడుగుతున్నాను.

అందుచేత ప్రధాని నెహ్రూ, పట్టీపట్టనట్లు గాకుండా, మన జాతీయ ప్రయోజనాల కనుగుణ్యంగా ముందుకు ధైర్యంగా సాగిపోవాలని కోరుతున్నాను." (మిగతా 4 వ పేజీలో)

"ముఖ్యమంత్రి పదవిమోజుతో పార్టీ సుండి వైదొలగ నుద్దేశించడం నీచం"

ప్రకాశంగారి చర్యపై ప్ర.సో.పార్టీ కార్యవర్గంలో కొందరివ్యాఖ్య

పంతులుగారి సమస్యపై చర్చలదోరణి

["విశాలాంధ్ర" విలేఖరి]

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

"ఒక పార్టీకి చెందిన సభ్యులు మరొక పార్టీలో అనుబంధ సభ్యులుగా చేరడమనేది రాజకీయ శాస్త్రానికే రాజకీయ సిద్ధాంతాలకే కొత్త విషయం. 'ముఖ్యమంత్రి పదవి మీకు కావాలనుకుంటే మీ పార్టీని వదులుకోండి' అన్నంత నీచంగాఉంది ఈ ప్రతిపాదన" అని ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు ఆచార్య కృపలానీ ప్రకాశం సమస్యపై తమ పార్టీ తీర్మానాన్ని వివరించుతూ నిన్న అన్నారు.

అసలు కాంగ్రెసులో అనుబంధ సభ్యులుగా చేరమని కోరడమనేది "ఏదో దయాభిక్ష పెట్టినట్లుగా" కూడా వున్నదని కృపలానీ వ్యంగంగా వ్యాఖ్యానించారు.

ప్రజా సోషలిస్టుపార్టీ కార్యవర్గ సమావేశంలో ప్రకాశం సమస్యపై చర్చ జరిగిన ప్పుడు సోషలిస్టు గ్రూపుకు చెందిన సభ్యులు ముఖ్యమంత్రి కావాలనే మోజుతో పంతులుగారు స్వపార్టీనుండి వైదొలగడానికి సహితం సిద్ధపడటాన్ని ఘోరాతిఘోరంగా తలచారని తెలుస్తోంది. ఒక వ్యక్తియొక్క పదవీకాంక్ష కార్యవర్గ సమావేశంలో ఒక ప్రధాన చర్చనీయాంశం కావడం చాలమంది సభ్యులకు బాధ కలిగించినదని కూడా ఇక్కడ అభిప్రాయపడ్డారు అని తెలుస్తోంది.

విజయనగరంరాజా వెదరింపు

ఆంధ్ర ప్రజాసోషలిస్టు పార్టీ కార్యదర్శి విజయనగరం రాజా ప్రకాశంగారి కోర్కెను పార్టీ కార్యవర్గం ఆమోదించిన పక్షంలో తాను పార్టీనుండి రాజీనామా యిస్తానని వెదరించారనికూడా రూఢిగా తెలుస్తోంది. పదవులకోసం పార్టీలు మారితే యింక ఆంధ్రలో ప్రజాసోషలిస్టు పార్టీవారికి పుట్టగతు లుండవని కూడా నాయకత్వానికి ఆయన హెచ్చరిక చేశారట.

ఆంధ్రలో సుస్థిర ప్రభుత్వ స్థాపనకని "ప్రత్యేక పరిస్థితులలో" పార్టీలకు "అతీతుడు" కావాలనే పేరుతో పార్టీ బాధ్యతలనుండి "విడుదల" అవడానికి ప్రకాశంగారికి అవకాశంఇచ్చిన పక్షంలో యావద్భారతదేశంలోని ప్రజా సోషలిస్టుపార్టీలో క్రమక్షీణత అడుగంటి, పార్టీప్రతిష్ఠ మంట గలవవని కొంతమంది సభ్యులు సమావేశంలో స్పష్టంచేశారు.

పార్టీ వ్యక్తిత్వం

ఎంతెంత గొప్ప పదవులను ఉపయోగించి నా ముఖ్యమంత్రికోసం ప్రకాశంగారు ఈ పైచ్యానికి దిగారని తెలుసుకో లేకపోతే అమాయకంగా - ముఖ్యంగా ప్రత్యేకతలేమైన ఆంధ్రలో ప్రజలు లేరని వారు వాదించారట.

ఇలా ఆంధ్రలో ప్రకాశం గారికి కాంగ్రెసుతో కలియడానికి అనుమతి యిచ్చిన పక్షంలో తిరువాన్ కూర్-కొచ్చిన్, హైద్రాబాద్‌లో కూడా సాధిక నాయకులు దానిని ఆధారంగా తీసుకొని కాంగ్రెసు మంత్రివర్గంలో చేరడానికి ప్రయత్నం చేయవచ్చునని, దానితో పార్టీ వ్యక్తిత్వం ఆ రాష్ట్రాల్లో పూర్తిగా కోల్పోవడం సంభవమని వారు తెలియజేశారు.

అంతేకాదు ఒకసారి ప్రకాశంగారు పార్టీనుండి విడుదల కావడమంటే శాశ్వతంగా తన అనుచరులతో విడుదలై కాంగ్రెసులో కలసిపోవడమే కాగలదని కూడా వారు తమ సందేహాన్ని వెలిబుచ్చారట.

సమావేశంలో "ప్రజావర్గం" వాదన

కార్యవర్గంలోని కృపలానీకి చెందిన "ప్రజా"వర్గం మరో కారణంతో ప్రకాశంగారిని "విడుదల" చేయడానికి నిరాకరించిందని తెలుస్తోంది.

ముఖ్యమంత్రి కావాలనే గాఢవాంఛతో ప్రకాశంగారు రాజకీయ విజ్ఞతను, దూరదృష్టిని సహితం కోల్పోయారని ఈ వర్గానికి చెందిన సభ్యులు బాధపడ్డారట. పదవీ మోజులో ఆయన తనకున్న కీలక స్థానాన్ని మరచిపోయి కాంగ్రెసువారి వలలోపడి, పార్టీ ప్రతిష్ఠకు భంగకరంగా ప్రవర్తించారని వ్యాఖ్యానించారట.

కమ్యూనిస్టేతరులుగా ఉన్న లోక్ పార్టీవారు, ప్రజాపార్టీవారు, తదితర స్వతంత్రులు, కాంగ్రెసులోనే శంకర్ రెడ్డి వర్గం సంజీవరెడ్డికి వ్యతిరేకంగా, తన నాయకత్వాన్ని బలపరచు తున్న ప్పుడు ప్రకాశంగారు పార్టీనుండి వైదొలగడానికి సిద్ధపడవలసిన అవసరం ఏమివచ్చిందని పలు ప్రశ్నించారు. ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుడుగానే మిశ్రమ మంత్రివర్గ నాయకుడుగా ఎన్నుకోబడేటట్లు 'తెలివితేటలుగా' ప్రకాశంగారు ప్రయత్నించివుంటే కేంద్ర కాంగ్రెసు నాయకత్వంకూడా తప్పనిసరిగా అంగీకరించవలసి వచ్చేదనీ వారు వాదించారు. ఈ ప్రాంతపరిధిపై కేంద్రంలోనూ, మరికొన్ని రాష్ట్రాలలోనూ పార్టీవ్యక్తిత్వాన్ని కోల్పోకుండా కాంగ్రెసు మిశ్రమమంత్రివర్గాలు నెలకొనడానికి యత్నించే అవకాశం అప్పుడుండేదనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

(మిగతా 4 వ పేజీలో)

'కాంగ్రెసుపార్టీ ప్రభుత్వాన్ని ఆంధ్రప్రజలు సహించరు'

"పార్టీ విధానం పునఃపరిశీలన అవసరం" ఆంధ్ర ప్ర. సో. పార్టీ నాయకుల ప్రకటన

విజయవాడ, సెప్టెంబరు 19

"ఆంధ్రరాష్ట్రంలో మైనారిటీ పార్టీయైన కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వమునుగాని, గవర్నర్ పరిపాలననుగాని ప్రజాసోషలిస్టు పార్టీ ప్రతిఘటిస్తుంది అని ఆంధ్ర ప్రజాసోషలిస్టుపార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ భూపతి కోటేశ్వరరావు, విజయవాడ పట్టణ కార్యదర్శి శ్రీ జి. వి. యల్. నరసింహారావుగారలు నేడొక ప్రకటన చేసారు.

ఆ ప్రకటనలో వారిలా అంటున్నారు:

ఆంధ్ర కాంగ్రెసుపార్టీ తన పార్టీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అధికారవ్యామోహంతో, తన పార్టీ మైనారిటీ ప్రభుత్వాన్నిగాని, గవర్నరు పరిపాలననుగాని స్థాపించుటకు అన్ని ప్రయత్నాలుచేస్తున్నది.

ఆంధ్రలో కాంగ్రెసుపార్టీ నాయకత్వమున ప్రభుత్వమును నిర్వర్తించుటకు పూనుకొనుట ప్రజాభిప్రాయమును పూర్తిగా త్రోసివేసి, నిరంకుశ పద్ధతిలో ప్రభుత్వమును స్థాపించుటయే అవుతుందని గత జనరల్ ఎన్నికలలో ఆంధ్రలోని 140 శాసన సభాస్థానములలో కాంగ్రెసుకు లభించిన 40 సీట్లు వల్లనే ప్రత్యక్షముగా వ్యక్తమగుచున్నది. అత్యధిక సంఖ్యాక ప్రజలు నిరాకరించిన కాంగ్రెసు పార్టీ తిరిగి ఎదో రాజకీయ గారడీ ద్వారా తమ ఆధిపత్యాన ప్రభుత్వాన్ని స్థాపించుటం ప్రజలు సహించరు.

ఆంధ్ర ప్రజాసోషలిస్టుపార్టీ కాంగ్రెసుపార్టీ మైనారిటీ ప్రభుత్వమునుగాని, గవర్నరు పరిపాలనను గాని ఆంధ్రలో నివారించుటకు పూర్తిగా కృషిచేయుచున్నది. అట్టి ప్రయత్నములను విధిగా ప్రతిఘటిస్తుంది.

రాష్ట్రములో ప్రజాతంత్ర సంక్షేమ ప్రభుత్వ స్థాపన కొరకు ఒక కనీస కార్యక్రమ ప్రాతిపదికతనతో కలసి వచ్చే అన్ని పార్టీల, వ్యక్తుల సహకారముతో ఆంధ్రజాతీయ అభ్యుదయానికి కృషిచేయుటకు పూనుకున్నది.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుపార్టీ రాజకీయ గారడీవల్ల ఏర్పడిన తాత్కాలిక పరిస్థితులద్వారా ఆంధ్రప్రజా సోషలిస్టు పార్టీ తన విధానాన్ని పునఃపరిశీలన చేసుకొని ఆంధ్రలో ప్రజాతంత్ర సుస్థిర ప్రభుత్వ స్థాపనకు అవలంబించవలసిన విధానాన్ని నిర్ణయించుకోవలసి యుంటుందని భావిస్తున్నాము.

1953 సెప్టెంబరు 19 శనివారం
విజయ సంవత్సర
భాద్రపద శుద్ధ
ఏకాదశి రా. 6 – 5–
ఉత్తరాషాఢ ప. 10 – 49

విశాలాంధ్ర

19-9-53 శనివారం

ఏది ప్రజాస్వామ్యం?

నూతనాంధ్ర రాష్ట్రంలో సుస్థిర మంత్రివర్గాన్ని ఏర్పరచడానికి ప్రజాస్వామ్యవాదులంతా చేతులు కలపాలని ప్రతివారూ అంటున్నారు.

తమతో కలపడమే 'ప్రజాస్వామ్య' మని కాంగ్రెసు నాయకులు వదేవదిగా వల్లించుతున్నారు.

అందు కొరకే కాంగ్రెసు పార్టీతో తాము సహకరించబోతున్నామని ప్రజా సోషలిస్టు నాయకులు చెబుతున్నారు.

ఆ ఆశయంతోనే కాంగ్రెసు పార్టీలో సహాయ సభ్యులుగా చేరామని లోక్ పార్టీ నాయకులంటున్నారు.

ఆంధ్రదేశమంతటా జనరల్ ఎన్నికలలో కాంగ్రెసుప్రభుత్వం యెడల ప్రజలు తమ అసహ్యతను నిరూపించారు. పోటీచేసిన 140 స్థానాలలో కాంగ్రెసుపార్టీ 100 స్థానాలలో ఓడిపోయింది. మైనారిటీ పార్టీగా మాత్రమే రాగలిగింది.

ఆంధ్ర ప్రజ లిచ్చిన యీ తీర్పుకువిరుద్ధంగా మంత్రివర్గాన్ని ఏర్పరచడానికి కాంగ్రెసు పార్టీ తయారవడమే ప్రజాస్వామ్య సూత్రాలన్నిటికీ విరుద్ధం.

అట్టి కాంగ్రెసు పార్టీతో చేతులు కలపడానికి తయారు కావడం ప్రజాభీష్టాన్ని తృణీకరించడమవుతుందే గాని ప్రజాస్వామ్యం ఎన్నటికీ కాదు.

కాంగ్రెసుతో చేతులుకలపడానికి తయారవుతున్న కాంగ్రెసేతర శాసన సభ్యులందరినీ ఒకే ఒక ప్రశ్న అడుగుతున్నాము. ఎన్నికలలో మీరు ప్రజలకు చేసిన వాగ్దానాలేమిటి? వాటిపై నిలబడతారా? లేక భగ్నం చేస్తారా?

ఆంధ్ర ప్రజలంతా మిమ్ములను యిదే ప్రశ్న అడుగుతున్నారు. సమాధాన మివ్వాలిసిన బాధ్యత మీపై వుంది.

కాంగ్రెసు మంత్రులపై స్వార్థం, లంచగొండితనం, బంధుప్రీతిని ఆరోపించిన ప్రకాశం పంతులుగారు, అందుకు బాధ్యత వహించిన కాంగ్రెసు పార్టీతో ఎలా సహకరించ గలుగుతారు?

కాంగ్రెసు కుళ్లిపోయి గబ్బుకంపు కొడుతూందని ఆరోపించిన లోక్ పార్టీవారు తిరిగి ఆ కుళ్లులోకి ఎందుకు వెడుతున్నారు?

కాంగ్రెసు దుష్పరిపాలనను ఖండించి, ప్రజలకు మేలుకూర్చుతామని ఎన్నికలలో గెలుపొందిన స్వతంత్రులు, కాంగ్రెసు పార్టీలో చేరడంగాని లేదా బలపరచడంగాని ప్రజల కిచ్చిన వాగ్దానాలను భగ్నం చేయడం కాదా?

ఈ విషయాలను కాంగ్రెసేతర శాసనసభ్యులందరు జాగ్రత్తగా ఆలోచించాలని కోరుతున్నాం. కాంగ్రెసు నాయకుల మోసంలో పడి, మిమ్ములను గెలిపించిన ప్రజలకు ద్రోహం తలపెట్టినట్లని హెచ్చరించుతున్నాము.

ఆంధ్ర ప్రజలు చైతన్యవంతులు. అందుచేతనే దుర్మార్గ పాలనకు, కరువు కాటకాలకు కారణమైన కాంగ్రెసు పార్టీని ఓడించారు. ఇతర ప్రజలకు మార్గదర్శకులయ్యారు.

ఎన్నికల వాగ్దానాలను భగ్నం చేసిన వారిని ఆంధ్ర ప్రజలు సహించరు. నిమ్ము మోసంచేసి కాంగ్రెసుతో కలసినవారికి గుణపాఠం నేర్పగల శక్తి వారికుంది. "ప్రజాస్వామ్య పార్టీల" కలయిక పేరుతో ఆంధ్ర ప్రజలను మభ్యపరచడం సాధ్యంకాదని గుర్తుంచుకోండి.

ఎన్నికల వాగ్దానాలను నిలబెట్టుకోండి. ప్రజాభీష్టం ప్రకారం కాంగ్రేసేతర శాసన సభ్యులంతా కలవండి. అదే నిజమైన ప్రజాస్వామ్యం!

ఆంధ్రఅసెంబ్లీలో కాంగ్రెసేతరులకు మరాడింట రెండువంతుల బలం వుంది. ప్రథమ పార్టీగా గెలుపొందిన కమ్యూనిస్టు పార్టీసుస్థిర మంత్రివర్గ స్థాపనకు తన సంసిద్ధతను ప్రకటించింది.

ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడే వారంతా కమ్యూనిస్టు పార్టీతో సహకరించాలి. ఆంధ్ర ప్రజల ఆమోదాన్ని పొందగల మంత్రివర్గాన్ని ఏర్పరచాలి.

కాంగ్రేసేతర శాసనసభ్యులంతా ప్రజలకు తామిచ్చిన వాగ్దానాలపై నిలబడతారని ఆశించుతాం. నిజమైన ప్రజాస్వామిక మంత్రి వర్గాన్ని ఏర్పరచడానికి తోడ్పడతారని విశ్వసించుతాం. నూతనాంధ్ర రాష్ట్రంలో ప్రజామోదాన్ని పొందే ప్రభుత్వ స్థాపనకు అదొక మార్గమని విన్నవించుతున్నాం.

కాశ్మీర్‌లో విదేశ ప్రభుత్వాల జోక్యంలేదట

జోక్యం కలిగించుకున్నది కొందరు వ్యక్తులు మాత్రమేనట

ప్రజాసభ విదేశాంగ విధానచర్చలో నెహ్రూ ప్రసంగం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17

కాశ్మీర్ భవిష్యత్తును నిర్ణయించుకోవలసింది కాశ్మీర్ ప్రజలేనని భారతదేశం కాశ్మీర్ ప్రజలకిచ్చిన హామీని పేర్కొంటూ భారత ప్రధాని నెహ్రూ ఇలా అన్నారు:

"ఆ హామీకి మరంకట్టుబడివున్నాం. ముమ్ముందు కూడా కట్టుబడి వుంటాము. తగు సమయం వచ్చినపుడు తగినరీతిని వారు తమ భవిష్యత్తును నిర్ణయించుకోవాలి. కాని పాకిస్తాన్‌లో కొందరు ఊహించుతున్న విధంగాను, పాకిస్తాన్ పత్రికలు కోరుతున్నరీతిని మాత్రం నిర్ణయించుకోరాదు."

విదేశాంగ విధానంపై ప్రజా సభలోని శ్రీ నెహ్రూ ఉపన్యాసాన్ని నిన్ననే ప్రచురించాం. మరికొన్ని వివరణలను ఇవాళ పాఠకులకు అందిస్తున్నాం. సం.)

నెహ్రూ ఇలా అన్నారు.

"పాకిస్తాన్ పత్రికలలోని విషయాలను, ఆ పత్రికల ధోరణికి మనం అలవాటుపడే వున్నాం. కొంత మంది బాధ్యతగలవ్యక్తులు ఒక్కొక్క అక్కడప్పుడు ఇచ్చే ప్రకటనలను కూడా గతికొద్ది సంవత్సరాలుగా అలవాటు పడుతూనేవున్నాం. కాని గత కొన్ని వారాలుగా పాకిస్తాన్‌లో జరిగే ప్రచారం నా ఊహాతీతంగావుంది. ఎట్టి కారణం లేకుండా అంతటి పిచ్చి ప్రలాపాలకు హేతువేమిటా అని నన్నాశ్చర్య పరచింది. కాశ్మీర్‌లో జరిగిన ఘటనలంటూ పాకిస్తాన్ పత్రికలలో ప్రచురించబడిన వార్తలు సత్యదూరాలు. అవి అతిశయోక్తులని పిలవడానికికూడా వీలులేదు"

నెహ్రూ ఇంకా ఇలా అన్నారు.

"పాకిస్తాన్ ప్రధాని ఢిల్లీనుండి కరాచీకి తిరిగిరాగానే, అక్కడ పత్రికలలో కొంతవరకు నాకు వ్యతిరేకంగాను, భారతదేశానికి వ్యతిరేకంగాను తీవ్రమైన ప్రచారం జరిగింది. ముఖ్యంగా ఆడ్మిరల్ నిమిట్జ్‌ను పెట్టి ప్లెబిసైట్ నిర్వాహకునిగా నియమించడమా లేదా అన్న విషయంమీద ఈ ప్రచారం జరిగింది. మహమ్మదాలీని కలుసుకున్న తర్వాత నేను ఈనాటి వరకు బహిరంగంగా ఎచ్చటా ఈ ప్రసక్తి తీసుకురాలేదు. అందుచే ఈ ప్రచారానికి ఆశ్చర్య పోతున్నాను. మహమ్మదాలీ కూడా ఈ ప్రచారానికి అయిష్టత తెల్పి వుంటాడని నేను గట్టిగా నమ్ముతున్నాను."

భారతదేశంలోని పత్రికలకు వ్యక్తులకు ప్రజాసభ సభ్యులకు విజ్ఞప్తి చేస్తూ "పాకిస్తాన్ పత్రికలు తమ బాధ్యతను విస్మరించిన మాత్రాన మనం మన బాధ్యతలను విస్మరించరాదని" నెహ్రూ హెచ్చరించారు.

విదేశీయుల జోక్యం

కాశ్మీరులో విదేశీయుల జోక్యం గురించి మాటాడుతూ నెహ్రూ ఇలా అన్నారు: "ఇలాంటి ఆరోపణలు చాలా సార్లు చేయబడుతున్నాయి. వాటిలో స్వల్పమైన సత్యం వున్నప్పటికీ గోరంతలు కొండలుగా చిత్రిస్తున్నారు. ఈ రకమైన జోక్యపు ఉదంతాలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయి. కాని అవి వ్యక్తుల జోక్యం మాత్రమే. వాటిని ప్రభుత్వ జోక్యాలనడం సరికాదు. ఇలాంటి తీవ్ర ఆరోపణలు చేయడం సరియైనదికాదు. ఏదైనా ప్రత్యక్ష సాక్ష్యంవుంటే ప్రభుత్వం చర్యతీసుకొంటుంది."

విదేశీయుల స్థావరాలను సహించమంటూ లిస్బన్ నుండి భారతీయ ప్రతినిధిని ఉపసంహరించామని నెహ్రూ తెలియజేశారు. ఇది ప్రాథమిక చర్యయేనని మరికొన్ని చర్యలు తీసుకొంటామని తెలియజేశారు.

సింహళ భారతీయుల సమస్య

సింహళంలోని భారతీయుల విషయమై ప్రస్తావించుతూ శ్రీ నెహ్రూ సింహళ ప్రధానితో తనసంప్రతింపులను వివరించారు. ఉభయ ప్రభుత్వాలకు చిక్కులున్నాయని, తాను చాలావరకు ఈ సమస్య విషయంలో దిగివచ్చానని సాధారణ పరిస్థితులలో అయితే అలా జేసివుండేవాడిని కాదని అన్నారు. తాము ఎంతవరకు ఒప్పుకోగలమో, దాని పరిమితి ఏమిటో స్పష్టం చేశామన్నారు.

"సింహళం గమనక భారతీయులను నిలీనం చేసుకోవాలే వారిది త్రికరణశుద్ధం అవుతుంది. వారికిపుడు భారతీయ పౌరసత్వం లేదు. ఇపుడుగాని ముమ్ముందుగాని సింహళంవారికి పౌరహక్కు ఈయకపోతే వారికి దేశమూ వుండదు, మాతృభూమీ ఉండదు. అందుచే సింహళం ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరించుకుందని ఆశిస్తున్నాను. తనకు ఉత్తరాన ఉన్న పెద్దదేశం–భారతదేశం – తనపై ఒత్తిడి తెస్తుందని సింహళం భావించరాదు. సింహళ సమస్యపై మనం ఎట్టి బేధరింపు పదజాలం ఉపయోగించడం నాకిష్టంలేదు. మనపై ఘర్షణ గురించిన్నట్టుగాను ఖచ్చితంగాను ఉండవలసిందే గాని ఇతరుల మనస్సులలో భయాందోళనలను రేకెత్తించరాదు" అని నెహ్రూ అన్నారు.

జాతి వివక్షత దక్షిణాఫ్రికాలో

"బురకభుజ"గురజాడవారి రచనలతో, పాటలతో వైజ్ఞానికోత్సవాలు జరపాలి.

5. తాలూకా ఫీర్కాల ముఖ్య కేంద్రాలలో నవనవైనా తిదితర ప్రజాస్వామిక జీవితానికి నూతన జీవిత వికాసమునకు సంబంధించిన ఫోటోలను సేకరించి ప్రదర్శనలు ఏర్పాటు చేయాలి. మేగఫోనులలోను, ఉపన్యాసములలోను, నవనవైనాలో సాధించిన విజయాలను స్పష్టంగా చెప్పాలి.

6. తెల్లవారుఝామున వెలిగించిన అఖండ జ్యోతి రాత్రి వైజ్ఞానిక కార్యక్రమాలు ముగుయు నంతవరకూ ఉంచాలి.

ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని, గ్రామాలను తెలుగుదనపు ముట్టెపడులాగున అలంకరించి ఆంధ్రోత్సవాలు జరపాలని ప్రతి యువకునికీ విజ్ఞప్తి చేస్తున్నాం.

అక్టోబరు 1న ఊరూరా ఆంధ్ర విజయోత్సవాలు

కృష్ణాజిల్లా యువజనసంఘ సన్నాహాలు: యువకులందరికి పిలుపు

విజయవాడ, సెప్టెంబరు 15

ఆంధ్రవీరుల కార్యదీక్షకు, త్యాగానికి చిహ్నంగా నిలిచే ఆంధ్ర రాష్ట్రావతరణ దినోత్సవాన్ని, పెద్దయెత్తున జరుపుటకు కృష్ణాజిల్లా యువజన సంఘంవారు చురుకుగా సన్నాహాలు జరుపుతున్నారు. ఈ సందర్భంలో యువకులకు ముఖ్యమైన సూచనలిస్తూ ఒక ప్రకటన చేశారు.

ప్రకటన ఈ విధంగా ఉంది:

ఎందరెందరు మహానుభావులు కాదన్నప్పటికీ స్వశక్తితో సాధించుకున్న, ఈ రాష్ట్రావతరణ రోజు – అక్టోబరు ఒకటి – ఆంధ్రులకు పవిత్రమైన రోజుగా పరిగణించబడుతుంది. అమరజీవులు పొట్టి శ్రీరాములు, మరి పన్నెండుమంది నిస్వార్థత్యాగుల సంస్మరణ దినంగా నిలుస్తుంది. ఆంధ్రవీరుల కార్యదీక్షను చాటే విజయచిహ్నంగా నిలిస్తుంది. ఆ పవిత్ర సమయంలో పల్లె పల్లెలోను బ్రహ్మాండమైన ఉత్సవాలు జరపాలి. వాడవాడలా విజయోత్సవాలు చేసుకోవాలి. ప్రతి యువకుడు ఆశుద్ధ సమయాన్ని ఆంధ్ర రాష్ట్రమునకు రూపు రేఖలు దిద్దుకోవలసిన రోజుగా, భవిష్యత్ కార్యక్రమానికి మరింత బిరుదుతో నడుం కట్టవలసిన సమయంగా, నూతనాంధ్రలో యువకుల కర్తవ్యనిర్వాణకు శంఖారావమిచ్చే దినంగా పరిగణించాలి. ఈ ప్రజా విజయాన్ని కొందరు పదవీ వ్యామోహపరులు స్వలాభాపేక్షతో స్వప్రయోజనాలకు వినియోగింప జూస్తున్నారు. ఈ స్వార్థపరులు సాగించే కుట్రలను ఒక కంట కనిపెట్టి బట్టబయలు చేయాలి. లేనిచో అనేక త్యాగాలుచేసి సాధించుకున్న రాష్ట్ర ప్రయోజనం మమ్ముకాగల ప్రమాదమున్నదని, అక్టోబరు ఒకటి మళ్లీ ద్రోహం తలపెట్టినట్లని హెచ్చరించుతున్నాము.

ఆంధ్ర ప్రజలు చైతన్యవంతులు. అందుచేతనే దుర్మార్గ పాలనకు, కరువు కాటకాలకు కారణమైన కాంగ్రెసు పార్టీని ఓడించారు. ఇతర ప్రజలకు మార్గదర్శకులయ్యారు.

ఎన్నికల వాగ్దానాలను భగ్నం చేసిన వారిని ఆంధ్ర ప్రజలు సహించరు. నిమ్ము మోసంచేసి కాంగ్రెసుతో కలసినవారికి గుణపాఠం నేర్పగల శక్తి వారికుంది. "ప్రజాస్వామ్య పార్టీల" కలయిక పేరుతో ఆంధ్ర ప్రజలను మభ్యపరచడం సాధ్యంకాదని గుర్తుంచుకోండి.

ఎన్నికల వాగ్దానాలను నిలబెట్టుకోండి. ప్రజాభీష్టం ప్రకారం కాంగ్రేసేతర శాసన సభ్యులంతా కలవండి. అదే నిజమైన ప్రజాస్వామ్యం!

ఆంధ్రఅసెంబ్లీలో కాంగ్రెసేతరులకు మరాడింట రెండువంతుల బలం వుంది. ప్రథమ పార్టీగా గెలుపొందిన కమ్యూనిస్టు పార్టీసుస్థిర మంత్రివర్గ స్థాపనకు తన సంసిద్ధతను ప్రకటించింది.

ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడే వారంతా కమ్యూనిస్టు పార్టీతో సహకరించాలి. ఆంధ్ర ప్రజల ఆమోదాన్ని పొందగల మంత్రివర్గాన్ని ఏర్పరచాలి.

కాంగ్రేసేతర శాసనసభ్యులంతా ప్రజలకు తామిచ్చిన వాగ్దానాలపై నిలబడతారని ఆశించుతాం. నిజమైన ప్రజాస్వామిక మంత్రి వర్గాన్ని ఏర్పరచడానికి తోడ్పడతారని విశ్వసించుతాం. నూతనాంధ్ర రాష్ట్రంలో ప్రజామోదాన్ని పొందే ప్రభుత్వ స్థాపనకు అదొక మార్గమని విన్నవించుతున్నాం.

అక్టోబరు 15 కాగలదని హెచ్చరించాలి.

ఉత్సవ కార్యక్రమం

అక్టోబరు 1 వ తేదీన ఆయాప్రాంతాలలో చనిపోయిన మృతవీరుల సమాధులను, మందిరాలను, లైబ్రరీలను పూర్తిగా అలంకరించి, ప్రభాతభేరి జరిపి, అఖండజ్యోతిని వెలిగించి, ప్రతిజ్ఞతీసుకోవాలి. అలాంటి చిహ్నాలు లేనిచోట అమరవీరుల పేర్లను నల్లటి అంచుగల ఎర్రని గుడ్డపై తెల్లనిఅక్షరాలతో వ్రాసి గ్రామంలో ఒకచోట స్థాపించి, వాటికి శ్రద్ధాంజలి ఘటించి శపథం తీసుకోవాలి.

"నూతనాంధ్ర రాష్ట్రంలో యువకుల శారీరక, మానసిక, వైజ్ఞానికాభివృద్ధుల కొరకు కృషిచేస్తూ సర్వసంపన్నమైన సుఖవంతమైన ఆంధ్ర ప్రజల పురోభివృద్ధికి కృషిచేస్తాము" అనే శపథం చేయాలి.

2. ఆంధ్రుల జాతీయ ఆటయైన "చెడుగుడు" పోటీలను యువకులకు, బాలురకు పోర్వరుగా జరిపి బహుమతులివ్వాలి.

3. గోటిపడగానే యువకులతోను, బాలురతోను, బాలికలుతోని ఆశ్చర్యకరమైన డోలోత్సవం మరుగుదుతో "దీపావళి" లాగా జరపాలి.

4. రాత్రికి, ప్రజల జీవితవిధానం తెలిపే సాంఘిక రాజకీయ నాటకాలు, "బాబ్రుబిలియుద్ధం" లాంటి చారిత్రాత్మక నాటకాలు, వీరశలింగం చరిత్రవంటి

అస్సాము నదులలో వరదల ఉధృతం

షిల్లాంగ్, సెప్టెంబరు 16

బ్రహ్మపుత్రతోసహా అస్సాములోని నదులన్నీ పొంగిపోయి దిబ్రుఘర్ సబ్‌డివిజన్ అంతా జలమయం అయింది.

మణిపూర్ సంస్థానంలోని ఇంఫాల్ నది బ్రహ్మాండమైన వరదలలో వుంది. ఆ నదిలో 1929 తర్వాత అంత పెద్ద వరదలు రాలేదట. ఈ వరదలతో మణిపూర్‌లోని అంతా మహాసముద్రంలా తయారయింది.

కాశ్మీర్ ప్రధాని స్పష్టీకరణ

శ్రీనగర్, సెప్టెంబరు 15

జమ్మూ – కాశ్మీర్ జాతీయ మహాసభ చేసిన తీర్మానంపై మాట్లాడుతూ బక్షీ గులాం మహమ్మద్ ఇలా అన్నారు:

"ప్రధానమంత్రిగా అబ్దుల్లా విధులు దయ్యాడు. అతని ఇతర అనుచరులు కూడా అలాగే విధులులయ్యారు. దీనికి కారణం వారు కాశ్మీర్ క్షేమంధృష్టిలో పెట్టుకొని రాజకీయ విధానాలను రూపొందించలేక పోవడమే.

"షేక్ అబ్దుల్లా రాజకీయ కార్యక్రమం దేశానికి ప్రమాదకరం కాబట్టి అతనితో మమం విడిపోవడం దేశ శ్రేయస్సుకు అవసరమైంది. పరిస్థితులు మారనంతవరకు షేక్ అబ్దుల్లా జైలులోనే వుంటాడు. అతని విడుదల కాశ్మీర్ శ్రేయస్సుకు హానికరం."

ప్రజల ఆరోగ్యాభివృద్ధికి కాశ్మీర్ ప్రభుత్వ యత్నం

శ్రీనగర్, సెప్టెంబరు 16

బానీహాల్ సొరంగం త్రవ్వడం రెండేళ్ళలో పూర్తిఅవుతుందని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులామ్ మహమ్మద్ నేడు తెలియజేశాడు.

జాతీయ మహాసభలో వివిధ ఉపసంఘాల నివేదికలలో తలయెత్తిన ప్రశ్నలకు జవాబు చెప్తూ, బక్షీ ఇంకా ఇలా అన్నాడు. శ్రీనగర్ నుండి బారాములావరకు ఏడు మైళ్ళ వరద కాలువ ఒకటి త్రవ్వించుతామని బక్షీ చెప్పాడు.

ప్రభుత్వ వైద్యశాలలలో ఆపరేషన్లకు డబ్బు చెల్లించ నవసరంలేదని వైద్యశాఖా మంత్రి తెలియజేశాడు మలేరియా ప్రాంతాలకు వైద్యసహాయం లభించేందుకు గాను కొత్తగా అనేక వైద్యశాలలు నిర్మించుతామని ఈయన అన్నాడు. ప్రజల ఆరోగ్యం వృద్ధి చేసేందుకు తగు సూచన లీయడానికి ప్రభుత్వం ఒక ఉపసంఘాన్ని నియమిస్తుందని కూడా ఈయన వివరించాడు.

మహమ్మద్ షెర్వానీ మొదలగు జాతీయ మహాసభ నాయకులను పాకిస్తాన్ సైనికులు 1947 లో చంపారనీ వారి స్మారక చిహ్నాలను నిర్మించడానికి ఆలోచించు తున్నామనీ బక్షీ గులామ్ అహమ్మద్ తెలియజేశాడు.

ఢిల్లీలో తుంగభద్ర ప్రాజెక్టు సమావేశం

నిర్మాణం పూర్తిచేయడానికి బోర్డు ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

తుంగభద్ర ప్రాజెక్టుకు సంబంధించిన సమావేశం నేడిక్కడ జరుగబోతున్నది. సమావేశంలో కేంద్రప్రభుత్వ ప్రతినిధులతోపాటు పాల్గొనడానికి చీఫ్ ఇంజనీర్ వెంకటకృష్ణయ్యర్, చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ శ్రీసోమయాజులు పాల్గొనడానికి ఇక్కడకు వస్తున్నారు. మద్రాసు పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి శ్రీ రంగారెడ్డిగారు కూడా వస్తారని ఇక్కడ తెలుస్తోంది.

సమావేశంలో ప్రధానంగా ఇంజనీర్లే పాల్గొంటారు. ప్రాజెక్టులో విద్యుద్భక్తి భాగానికి సంబంధించిన విషయాలే ముఖ్యంగా చర్చించబడతాయని ఇక్కడ భావించబడుతూంది.

విద్యుద్భక్తి భాగానికి సంబంధించినంతవరకు 18 మాసాల్లోనే పూర్తి కావాలని గతజులై సమావేశంలోనే ఒక నిర్ణయానికి వచ్చిన విషయం పాఠకులకు విదితమే. పథకానికి సంబంధించినంతసా యి దా తయారైనదనీ, అది సమావేశంలో లాంఛన ప్రాయంగా చర్చించి ఆమోదించబడుతుందని తెలుస్తోంది.

తుంగభద్ర ప్రాజెక్టుకు సంబంధించిన ఆంధ్ర, మైసూరు, హైద్రాబాద్ ప్రభుత్వాల ప్రతినిధులతో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి అధ్యక్షతను ఒక బోర్డు నియమించబడుతుందని రూఢిగా తెలుస్తోంది. బోర్డు స్టాఫ్‌లో ఒక కార్యదర్శి, ఇద్దరు ముగ్గురు చీఫ్ ఇంజనీర్లు ఉంటారు. నియమిత కాలంలో ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతను పూర్తి చేయడమే ఈబోర్డు నిర్వహించాల్సిన పని అని తెలుస్తోంది.

ఎవరికెంత విద్యుచ్ఛక్తిని కేటాయించాలన్నది. సమావేశంలో చర్చించబడదనీ, ఆసమస్యఆయారాష్ట్రాల ప్రభుత్వాలకు వదలివేయబడుతుందనికూడా నమ్మకంగా తెలుస్తోంది. విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల నిర్మాణంలో తమకు తగినంత అనుభవం కలుగుగాబట్టి ఈబోర్డు అవసరమని మైసూరు ప్రతినిధి వాదించవచ్చునని అయితే ఈ అభ్యంతరానికి కేంద్రం విలువ యివ్వదనికూడా ఇక్కడ అభిజ్ఞ వర్గాలలో చెప్పబడుతున్నది. కేవలం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన బాధ్యతనే బోర్డు నిర్వహించుతుందనీ, వివాదాంశాల జోలికి పోదని కేంద్రం స్పష్టం చేయవలసింది.

(వి. వి.)

రష్యా సహాయంవల్ల చైనాకు కలిగేమేలు

చైనా ఆర్థికశాఖ ముఖ్యుని వివరణ

లండన్, సెప్టెంబరు 16

"సోవియట్ సహాయమే లేకపోతే చైనా ప్రథమ పంచవర్ష ప్రణాళిక ఇప్పటిస్థాయిలోగాని, ఇంతకుడిగాగాని కొనసాగడంఅసంభవము"ని నిన్న జరిగిన చైనా మంత్రివర్గ సమావేశంలో ఒక ఆర్థికశాఖ నిపుణుడు స్పష్టంచేశాడని, నవచైనా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

చైనాలో కొత్త పరిశ్రమల స్థాపనకై, పాతవాటి పునర్నిర్మాణానికై సోవియట్ – చైనా ప్రభుత్వాలమధ్య జరిగిన సంప్రతింపుల ఫలితాలను ఆర్థికశాఖ ఉపాధ్యక్షుడు లి-ఫు-చున్ ఈ సమావేశంలో వివరించాడు.

ఇనుము, ఉక్కు, బొగ్గు, నూనె, యంత్రనిర్మాణ, మోటారు, ట్రాక్టరు పరిశ్రమలనూ, విద్యుదుత్పత్తి కేంద్రాలనూ కొత్తగా ఇంకా అనేకంనిర్మించుకునేందుకు చైనా కిష్టము అవకాశం లభించిందని అతను వివరించాడు.

ఇండియాలో వరద బాధితులకుసాయం

విరివిగా అందజేయాలని వి. కె. కృష్ణ మీనన్ విజ్ఞప్తి

లండన్, సెప్టెంబరు 16

"ఇండియాలో బీహార్, ఉత్తర ప్రదేశ్, మద్రాసు, పశ్చిమ బెంగాలు రాష్ట్రాల్లో ఇదివరకెన్నడూ ఎరుగనంటి భయంకరమైన వరదలు, మునుపెన్నడూ లేనంత విస్తృతంగా విరుచుకు పడ్డాయి. లక్షల కొంది ఎకరాలపంట నాశన మయింది. లక్షోపలక్షల ప్రజలు నిరాశ్రయులయారు. పశుగణాలకు, ఆహారపదార్థాలకు ఇప్పుడు కలిగినంత నష్టం ఇదివరకెన్నడూలేదు," అని వివరిస్తూ వి. కె. కృష్ణమీనన్ "టైమ్సు" పత్రికలో ఒక సంపాదకీయ లేఖను ప్రకటించాడు. భారతదేశంలోని వరద బాధితులకు విరివిగా సహాయం అందజేయవలసిందని కోరాడు.

పి. టి. ఐ. వార్తా సంస్థ ఉద్యోగుల యిక్కట్లు

స్టేట్స్‌కౌన్సిల్లో కమ్యూనిస్టు సభ్యుని ప్రశ్న సందర్భంలో అరగంట చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16

పి టి ఐ. వార్తాసంస్థ యజమానులకు, ఉద్యోగులకు మధ్యనున్న తగాయిదా పరిష్కారానికి ఒక ట్రిబ్యూనల్ నియమించాలని కోరుతూ కమ్యూనిస్టుపార్టి సభ్యుడు శ్రీ బి. వి కక్కిలయ్య చేసిన ప్రతిపాదనపై నేడు స్టేట్స్‌కౌన్సిల్లో ఒక అరగంటపాటు చర్చజరిగింది.

ప్రశ్నోత్తరాల సమయంలో కార్మిక శాఖా ఉపమంత్రి ఈ సమస్యపై యిచ్చిన కొన్ని సమాధానాల ఫలితంగా ఈ చర్చ జరిగింది.

చర్చకు కార్మిక మంత్రి శ్రీ వి. వి గిరిగారు సమాధానం చెపుతూ పి. టి. ఐ. ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడే విషయమై ఇండియా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయదని స్పష్టంచేస్తూ ఇంకా యిలా అన్నారు:

"నేను ఈ విషయంలో అత్యంత శ్రద్ధతీసుకొని పి. టి. ఐ. వార్తా సంస్థ ఉద్యోగుల, కార్మికుల ప్రయోజనాలను ఎంతవరకు కాపాడగలమో పరిశీలించగలనని సభ వారికి వాగ్దానం చేస్తున్నాను."

తగాయిదాకు సంబంధించినంతవరకు ప్రస్తుతం చట్టాన్ని శ్రీ గిరిగారు వివరించుతూ, పి. టి. ఐ. వార్తా సంస్థకు అలాంటి తదితర ఆర్థికభారతి సంస్థలకు అది వర్తింపచేట్టలు సవరణ చేయడానికి ఎంతవరకు అవకాశాలు గలవో తాను పరిశీలించగలనన్నారు.

ప్రస్తుతమున్న పరిస్థితిలో ఈ తగాయిదా రాష్ట్ర ప్రభుత్వ అధీనం క్రిందకు మాత్రమే వస్తుందన్నారు.

చర్చలో పాల్గొన్న శ్రీయుతులు బి. వి. కక్కిలయ్య' సి. జి. కె. రెడ్డి, కోటంరాజు రామారావు, యన్. జి. రంగా, శ్రీమతి వైలెట్ ఆల్వాగార్లు మన జాతీయ రాజకీయాల్లో పి. టి ఐ వార్తాసంస్థ నిర్వహించిన అతిముఖ్యమైన పాత్రను వివరించుతూ, అది యజమానులకు, ఉద్యోగులకుమాత్రమేసంబంధించిన విషయంకాదని భారతప్రభుత్వం దేశ శ్రేయస్సు దృష్ట్యా అందులో పాల్గొనవలసిన అవసరం ఉన్నదని నొక్కి వక్కాణించి చెప్పారు.

ప్రత్యేక వివాహాల బిల్లు

సంయుక్త సిఫార్సుల సంఘ పరిశీలనకు స్టేట్స్ కౌన్సిల్ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16

ప్రత్యేక వివాహాల బిల్లును పార్లమెంటు ఉభయ సభలకు చెందిన సంయుక్త సిఫార్సుల సంఘ పరిశీలనకు పంపాలని కోరుతూ న్యాయశాఖా మంత్రి శ్రీ బిశ్వాస్ ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని నేడు స్టేట్స్ కౌన్సిల్ ఆమోదించింది.

"ఈజిప్టులో విదేశ సామ్రాజ్యవాదుల కుట్ర భగ్నం"

ప్రభుత్వ ప్రముఖుల ప్రకటన

కెయిరో, సెప్టెంబరు 16

"అభివృద్ధి నిరోధకులు, సామ్రాజ్యవాద ఏజంట్లను ఉపయోగించుకొని ప్రస్తుత ఈజిప్ట్ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు ఒకానొక విదేశ ప్రభుత్వం కుట్ర పన్నింది"ని ఈ దేశ కెయిరో రిపబ్లిక్కు చౌకులో చేరిన వేలాది ప్రజలఎదుట నజీబ్ ప్రభుత్వ ముఖ్యులు, ప్రకటించారు. విదేశ సామ్రాజ్యవాదులు తలపెట్టిన ఈ కుట్రకు సంబంధించిన ఒక ముఖ్య పత్రం పట్టుబడిందని మంత్రి సాలెహ్ సాలెమ్ తెలిపాడు.

ఈ ప్రకటన అనంతరం కెయిరో మిలిటరీ గవర్నరు రక్షణ బందోబస్తును మరింత తీవ్రం చేశాడు.

"ద్రోహులను అత్యంత కఠినంగా దండిస్తాము"ని నజీబ్ ఒక ప్రకటన చేశాడు.

బ్రిటిష్ అమెరికన్ రాయబార కార్యాలయాలున్నపేరి రెండు నూలల్లోనూ సాయుధ శకటాలను నిలిపారు.

ఈజిప్టు అంతటా సైనిక శాసనం అమలులో ఉంది.

సంయుక్త సిఫార్సుల సంఘం తన నివేదికను రెండు నెలల లోపున సమర్పించాలనికూడా తీర్మానంలో పొందుపరచబడింది.

ప్రజాసభ సమావేశాలు శుక్రవారంతో ముగుస్తున్నాయిగాబట్టి ఉభయ సభలకు చెందిన సిఫార్సులసంఘ పరిశీలనకు ఈ బిల్లు పంపించాలన్న ప్రతిపాదన ఆసభలో ప్రవేశపెట్టడానికి వీలవుతుందో లేదో చెప్పలేనని శ్రీ బిశ్వాస్ అన్నారు.

ఈ ప్రత్యేక వివాహాల బిల్లు ప్రకారం ఏ మతానికి చెందిన భారతీయులైనా ఒక ప్రత్యేక పద్ధతిలో వివాహం చేసుకోడానికి అవకాశం కలుగుతుంది.

నర్సాపురం

నర్సాపురం హోటలు వర్కర్సు యూనియన్ జనరల్ బాడీ సమావేశం 14 వ తేదీన శ్రీ యన్. వీరభద్రయ్యగారి అధ్యక్షతన జరిగింది. నూతన కార్యవర్గం ఎన్నుకొన్నారు కనీస కోర్కెల మెమొరాండం లేబరు ఇన్‌స్పెక్టర్లకు పంపుటకు నిర్ణయించారు.

లేఖలు

ఆంధ్రరాష్ట్రావతరణ: జీతాలు ముందుగా ఇచ్చే ఏర్పాటు

మహాశయా!

ఆంధ్ర రాష్ట్రావతరణ మహోత్సవంలో ప్రభుత్వ ఉద్యోగులందరూ పాల్గొనుటకు వీలుగా అక్టోబరు నెల జీతాలు ఈనెల 27 వ తేదీన ప్రభుత్వం యిచ్చే ఏర్పాటుచే

కలరా నివారణలో ప్రభుత్వ అసమర్థత

హైదరాబాద్ శాసన సభలో సభ్యుల తీవ్ర విమర్శలు

హైద్రాబాద్, సెప్టెంబరు 15

హైద్రాబాద్ శాసనసభ నేటి సాయంకాలం ఇంచుమించు గంటన్నరసేపు రాష్ట్రంలోని కలరా పరిస్థితిపై చర్చించింది. కలరా రోగ వ్యాప్తిని అరికట్టడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపలేదని అన్నివక్షాల సభ్యులు ప్రభుత్వాన్ని విమర్శించారు.

చర్చను ప్రారంభిస్తూ ప్రతిపక్ష నాయకులు శ్రీ వి. డి. దేశపాండే గ్రామాలలో నూటికి 10 మందికి పైగా ప్రజలకు కలరా తగిలిందన్నారు. "ప్రాథమిక దశలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోకపోవడంవలనే నేడు రాష్ట్రంలోనిఅన్ని జిల్లాలకు కలరావ్యాపించింది. పరిస్థితుల తీవ్రతను ప్రభుత్వం అర్థం చేసుకోలేదు. కలరా నిరోధక చర్యలను తీసుకోనేటందుకై వెంటనే "కలరా నిరోధక అత్యవసర కమిటీని, ఏర్పరచాలంటూ ఆయన సూచించారు.

దొంగ లెక్కలు

ఫ్రంట్ సభ్యులు శ్రీ సి. హెచ్. వెంకట రామారావుగారు ప్రభుత్వోద్యోగిస్తూన్న మరణాల సంఖ్య పట్టి తప్పుల పుట్టయని తెలిపారు. వారు నిజమైన లెక్కలివ్వక, చాల తగ్గించి ఇస్తున్నారనీ, అసలు గ్రామాలలో పరిస్థితి చాల తీవ్రంగా వుందనీ, ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు ఏమూలకీ చాలదనీ ఆయన చెప్పారు.

[అంతకుపూర్వం అల్ప వ్యవధి ప్రశ్నలలో శ్రీ ఎమ్. ఎస్. రాజలింగం (కాంగ్రెస్) స్థానికవుద్యోగులుఇస్తున్నకలరా మరణాల సంఖ్యలు చాల తక్కువగా, తప్పులతో కూడుకొని వున్నాయనీ, ప్రభుత్వం పరిస్థితులను చక్కబెట్టేటందుకై ఎక్కువపని చేయవలసి వున్నదనీ చెప్పారు.]

శ్రీ మురళీధరరావు కుంటేకర్ (కాంగ్రెస్) బసన్నాధరావు చుండేర్కి (కాంగ్రెస్ - మాజీమంత్రి)గార్లు ప్రభుత్వం కలరా నిరోధం విషయంలో తీసుకొన్న చర్యలు చాలవని అసంతృప్తి తెలిపారు. కలరా వ్యతిరేక ప్రచారంగాక కలరాపై యుద్ధం ప్రకటించబడాలన్నారు.

శ్రీమతి సంగం లక్ష్మీబాయి (కాంగ్రెస్) గారు ప్రభుత్వం తీసుకున్న కలరా నిరోధక చర్యలు చాలవంటూ ఆ విషయంలో ప్రజలు కూడా ప్రభుత్వానికి తోడ్పడాలన్నారు.

శ్రీ గోపిడి యంగారెడ్డి (సోషలిస్టు) గారు కూడా మాట్లాడారు.

శ్రీ పేర్కోటే మాట్లాడుతూ స్వభావంచేత కలరా శీఘ్రంగా వైద్య సహాయం ఇవ్వవలసి వుండేబబ్బు అన్నారు. కలరా మొట్ట మొదట ఏప్రిల్ నెలలో నల్లగొండజిల్లాలో ప్రారంభమై ఒక్కనెలలో 6 జిల్లాలకు ప్రాకిందన్నారు. జూలై నాటికి రాష్ట్రం అంతటా భయంకరంగా వ్యాపించిందని చెప్తూతూ ఆయన ఇల్లా అన్నారు:

"ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేస్తూన్నా కలరా రాష్ట్రం అంతటా వ్యాపించింది. అంటే ఇంకా ఎంతోపని చేయబడవలసివుందన్నది స్పష్టమే. నిరోధక చర్యలు తీసుకొనేటట్లు ప్రజలను నిర్బంధించగల ధైర్యంతో ప్రభుత్వం వ్యవహరించాలి. అవసరమైతే ప్రజలకు శాసనసభ్యుల తోడ్పాటు లభించేందుకు శాసనసభను వాయిదా వేసినా వెయ్యాలి. ఈ సమస్యను ఎదుర్కొనడానికి ప్రభుత్వం ఖర్చుకుగాని, శ్రమకుగాని వెనుక తీయ్యదు."

మంత్రి నవాబ్ మెహదీ నవాజ్ జంగ్ కూడా ప్రభుత్వం తీసుకొన్న చర్యలను వివరించారు.

[ఎ. ఎన్. ఎస్.]

సెంట్రల్ డెల్టాకు రాష్ట్ర రైతుసంఘం సాయం

విజయవాడ, సెప్టెంబరు 17

సెంట్రల్ డెల్టాలోని వరద బాధిత ప్రజల సహాయంలో వినియోగించడానికై తూర్పు గోదావరి జిల్లా రైతు సంఘాధ్యక్షులయిన శ్రీ అల్లూరి వెంట్రామరాజుగారికి ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘం రు 1052-11-9 లను పంపింది. ఈ మొత్తం దిగువ సంస్థలనుంచి విరాళముగా రాష్ట్ర రైతుసంఘ కార్యాలయానికి చేరిందని సంఘ కార్యదర్శి తెలుపుతున్నారు.

హనకనహాళ్ గ్రామ యువజన సంఘం రు 9-6-0, కోవూరు తాలూకా విడవలూరు యువజన సంఘం రు 30-0-0, తెనాలి తాలూకా మంచికలపూడి విద్యార్థులు రు 20-0-0, విజయవాడ తాలూకా పైలవరం విద్యార్థులు రు. 20-0-9 ఇ, ఒంగోలు తాలూకా కొప్పోలు యువజనసంఘం రు. 65-0-0, గన్నవరం తాలూకా పెదపోగిరాల యువజన సంఘం రు. 908-5-0- మొత్తం రు.1052-11-9 లతో చాకడిపోలు ఏర్పాటు చేయకపోతే అకలిచావులు సంభవించే ప్రమాదం వుందనికూడా హెచ్చరించారు.

చేనేత పారిశ్రామికులపై మున్సిపల్ పన్నులు

అధికారుల వద్దకు శ్రీకాకుళం చేనేత నాయకుల రాయబారం

శ్రీకాకుళం, సెప్టెంబరు 15

పాత శ్రీకాకుళం, బాదుర్లపేట, కర్రావీధి,లలగ మొదలగు ప్రాంతాల్లోని శ్రీకాకుళం మునిసిపాలిటీ ఏరియాలో చేనేత ప్రజలు 100 మందిపైగా శ్రీ కూతిక సత్యనారాయణ, దేవుట్టి రామమూర్తి గార్లనాయకత్వాన, నిన్న మునిసిపల్ కమీషనర్ వద్దకు రాయబారంవెళ్లి, చేనేత వారి యిండ్లపై వసూలు చేస్తున్న పన్నును చేనేతవారు నిరుద్యోగంతో కష్టకాలంలో ఉన్నంతవరకూ రద్దు చేయవలసిందని అడిగారు. అంతేగాక మునిసిపల్ కౌన్సిల్ 18/-రూపాయిలవరకు పన్నురద్దు చేయడానికి గాని, వసూలు ఆపివేయడానికి గాని అధికారం చట్టప్రకారం కల్గియుండగా యిచ్చట 5/- రూపాయిలలోపు మాత్రమే పన్ను మినహాయించడంవల్ల, చేనేతవారు యిండ్లు పూరిపాకలైపోటికీ పన్నుకు గురిఅవడం జరుగుతుందనీ, ఈ దృష్ట్యా కూడా పన్నునుండి మినహాయించమని కోరారు.

మునిసిపల్ కమీషనరు శ్రద్ధగా విని యిది చేయదగిన పనేనని, అందువల్ల తాను ఈ విషయం ఎజండాలో చేర్చుతానని హామీ యిచ్చారు. తరువాత కౌన్సిలర్లందరకూ పిటీషను తాలూకు కాపీలు యివ్వబడ్డవి. కౌన్సిలర్లు కూడా తమ సుముఖత్వాన్ని ప్రదర్శించారు. (వి. వి.)

రాజకీయ ఖైదీలందరిని విడుదల చేయాలి

రామచంద్రపురం తాలూకా కమ్యూనిస్టు కమిటీ హెచ్చరిక

రామచంద్రపురం, సెప్టెంబరు 15

నూతన ఆంధ్రరాష్ట్ర అవతరణ సందర్భంలో రాజమండ్రి సెంట్రల్ జైలులోని రాజకీయ ఖైదీలనందరినీ విడుదల చేయాలనీ, వారిపై నున్న వారంట్లు కేసులు రద్దు చేయాలనీ, రామచంద్రపురం తాలూకా కమ్యూనిస్టు కమిటీ ఒక తీర్మానంలో కోరింది.

రామచంద్రపురంలో 11, 12వ తేదీలలో జరిగిన ఈ సమావేశంలో మరొక తీర్మానం చేస్తూ తాలూకాలోని అన్ని రాజకీయ పార్టీలవారు, అభ్యుదయ కాముకులు, ప్రజలు రాజకీయ ఖైదీల విడుదల కొరకు తీవ్రాందోళన జరపాలని విజ్ఞప్తి చేశారు.

గత నాల్గు సంవత్సరాలుగా అజ్ఞాతవాసం గడుపుతున్న రామచంద్రపురం తాలూకా ప్రజాసేవకుడు శ్రీ మేకా పాపారావుగారిపై ఉన్న కేసు రద్దు చేయాలనికూడా కోరారు.

వరద బాధితులకు ప్రభుత్వం ఇంతవరకు ఇచ్చిన సహాయం సరిపోదని, సర్వవిధాలా నష్టపోయిన ప్రజలకు ఇంకా అనేక విధాలసహాయం పంపాలని, ప్రజాసంస్థలు ఉదారులు కూడ ఆదుకోవాలని కోరారు.

అసలే నిరుద్యోగంతో పస్తులుంటున్న చేనేత పారిశ్రామికులు, వ్యవసాయకూలీలు వరదదెబ్బతో మరింత మనితికి గురిఅయ్యారనీ యీప్రాంతాలను ప్రకటించుకొని చట్టరీత్యా కార్మికులకు యివ్వవలసిన అదనపు జీతాలు యిప్పించాలని రాజస్ గారిపై యిచ్చిన తీర్మానం కూడా సమావేశం వారు సరసవ తెల్పారు. వెంటనే ప్రభుత్వాధికారులు కల్గజేసుకొని చట్టరీత్యా కార్మికులకు

అదనపు పనికి అదనపు జీతం

అడిగినందుకు సుదర్శన కంపెనీ కార్మిక నాయకుని తొలగింపు నోటీసు

విజయవాడ, సెప్టెంబరు 17

విజయవాడ సుదర్శన్ కంపెనీ కార్మికులకు మేనేజిమెంటు ఫ్యాక్టరీ చట్టం ప్రకారం అదనపు పనికి అదనపు జీతం ఇవ్వడంలేదు. ఈ విషయం అడిగినందుకై కార్మికులను తొలగించుటకు మేనేజిమెంటు ప్రయత్నిస్తున్నది. యూనియన్ అధ్యక్షులైన శ్రీ కె రాజన్ గారిని పనిమండి తొలగిస్తూ 14 వ తేదీన 15 రోజులు నోటీసు యిచ్చారు.

అదనపు పని సమస్య గురించి ఫ్యాక్టరీ ఇనస్పెక్టరును కార్మికులు వెళ్ళి అడుగగా అదనపు పని చెయ్యవద్దని సలహా యిచ్చారు. అంతేకాని చట్టరీత్యా కార్మికులకు గల హక్కును మేనేజిమెంటుచే గుర్తింపజేయుటకు ప్రయత్నించలేదు.

కార్మికులపట్ల మేనేజిమెంటు ఈ అక్రమం వైఖరి అవలంబించుచేకాక, పోటీ యూనియన్ స్థాపనకు సకల ప్రయత్నాలుచేస్తూ కరపత్రాలువేసి, ఆ యూనియన్‌లో చేరవలసిందని కార్మికులను నిర్బంధించుచున్నారు.

యూనియన్ అధ్యక్షునికి అక్రమంగా ఇచ్చిన తొలగింపు నోటీసును ఉపసంహరించుకోవాలని, అదనపు పనికి చట్టరీత్యా యివ్వవలసిన జీతాలు యివ్వవలసిందని, శ్రీ ఎస్. వి. సుబ్బరాజు (ప్రధాన కార్యదర్శి,ఆంధ్ర సీమెంటు కంపెనీ ఎంప్లాయీస్ యూనియన్) గారి ఆధ్వర్యాన కార్మికులు, మేనేజిమెంటు వద్దకు మరల రాయబారం వెళ్లారు. కాని కార్మికులన్యాయమైనకోర్కెలను వారు పెడచెవిని పెట్టారు. యజమానుల ఈ అలక్ష్య వైఖరికి ఫ్యాక్టరీ ఇనస్పెక్టరు ఎట్టివర్యతీసుకోవడంలేదు.

16 వ తేదీన జరిగిన సుదర్శనకంపెనీ పనివారల సాధారణ సంఘ సమావేశంలో ఫ్యాక్టరీ యిన్ స్పెక్టరు లాలాచీ వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ కార్మికులు తీర్మానించారు.

ఈ కంపెనీకి ప్రభుత్వం రు. 50వేలు అప్పుకూడా యిస్తున్నది. కాని కార్మికుల కనీసకోర్కెల గురించి మాత్రం ప్రభుత్వం ఎట్టి జోక్యం కల్గించుకోనందుకుకూడా సమావేశం వారు నిరసన తెల్పారు. వెంటనే ప్రభుత్వాధికారులు కల్గజేసుకొని చట్టరీత్యా కార్మికులకు

ఈతగడ్డలు, అడవులలో దొరికే కళీపండ్లే తిండి!

కమలాపురం తాలూకాలో అనావృష్టి; వ్యవసాయకూలీల దుర్భరజీవయాత్ర

కమలాపురం, సెప్టెంబరు, 16

కడపజిల్లా కమలాపురం తాలూకాలో ఈసంవత్సరంకూడా వర్షాలుపడవంచున, నిరుద్యోగులయిన వ్యవసాయకూలీ ప్రజానీకం దుర్భరపరిస్థితులకు గురి అవుతున్నారని, ఈతచెట్లు పరికి వాటిలో లభ్యమయ్యే గడ్డలు, మైళ్ళకొలది దూరాన వున్న అడవులలో నారికళీపండ్లు, కాంచరకాయలు ఇంకొంతో కాలం నారి ప్రాణాలను కాపాడలేవని వివరిస్తూ, తాలూకా వ్యవసాయకూలీ సంఘం అధ్యక్షులు శ్రీ బి. వెంకటన్న గారు ఈ క్రింది ప్రకటన చేశారు.

"కమలాపురం తాలూకా ప్రజానీకం గత మూడు సంవత్సరాలుగా ఎడతెగని కరువుతో బాధ పడ్డారు. ఈ సంవత్సరమైనా సరిగా వర్షం పడకపోతుందా అని ఎంతో ఆశతో రైతులు, కూలీలు ఎదురు చూచారు. కాని సకాలంలో వర్షాలు పడలేదు. జూలై ఆఖరులో పడిన వర్షం కొద్దిపాటి అయినప్పటికి అదును దాటిపోతుందని ఆశతో కొర్ర వేసుకనవిత్తనం వేశారు. విత్తనం వేసినప్పటినుండీ దాదాపు రెండు నెలలవరకు వర్షము లేనందున కొర్రపైరు పూర్తిగా ఎండిపోయింది. మొలకగడ మాత్రం కొంత ప్రాణంతో వుంది. ఈనెల 11-12 తేదీలలో కొంత వర్షం పడినది. ఈ వర్షమేకాక, మళ్ళీ వర్షం వచ్చినప్పటికీ మొలకగడంటు విత్తనాలకంటే ఎక్కువ పండదు. ఈ పరిస్థితులలో బీదరైతులు ఎద్దులను అయినకాడికి అమ్మివేసి ఎక్కడికైనా వలస వెళ్ళేటందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఆకులోట పల్లె, చిన్నకత్తరపల్లె ఈ గ్రామాల్లో పశువులకు మేపులేకఈతాకు వేస్తున్నారు. కాండ్లపల్లె గ్రామంలో 5 కుటుంబాలు తమ పశువులను అమ్మివలసవెళ్ళారు.

ఎక్కడమాచిలా నూగళ్ళకొలది వ్యవసాయకూలీలు భిక్షాటనలుచేస్తున్నారు. రోజుఒకటికి అర్ధ శేరు గింజలకు కూలికి వస్తామన్నా పిలిచే దిక్కులేదు. కొంతమంది ఆకనిభరించలేక అన్నం పెట్టి నాసలే పనికివస్తామంటున్నారు. అయినప్పటికీ పిలిచే వాళ్లు లేరు. ఉప్పులూరు, కొలవలి, ఆకులోటపల్లి, కోనాపురం, చిన్నకత్తెరపల్లి గ్రామాలలో తిండికొరకు వేలకొలది ఈతచెట్లు పరికి అందులోవున్న ఈత గడ్డలతో ఆకలి తీర్చుకుంటున్నారు. కొమ్మద్ది, వెలుదుర్తి వెంగటాపురం, అడివిచెన్నాపల్లి, బసిరెడ్డిపల్లె, అంకిరెడ్డిపల్లె ఈ గ్రామాలలోని ప్రజలు 6 మైళ్ళిమారము వెళ్ళి కళీపండ్లు తిని వస్తున్నారు. ఇవి కూడా ఇప్పుడు దొరకడంలేదు. మాలపాడు గ్రామంలో 800 మంది వ్యవసాయ కూలీలు వున్నప్పటికీ ఆ గ్రామంలో గంజి కేంద్రం లేనందున వారు కాంచరకాయలతో ప్రాణాలు నిలబెట్టుకుంటున్నారు. ఈ విషాద పరిస్థితులవల్ల దిక్కుతోచక పెద్ద యెత్తున వలసలు వెళ్ళేటందుకు ప్రయత్నిస్తున్నారు. అపుడే కాండ్లపల్లె గ్రామంలో 5 కుటుంబాలు 25 మంది పిల్లలను విడిచిపెట్టి వలసపోయారు. ఇంకా కొంతమంది ఎక్కడకుపోయ్యేందుకు దిక్కుతోచక గ్రామాల వెంబడి తిరిగి తిరిగి విసుగుచెంది యిండ్లకు వస్తున్నారు. పోయిన నెలలో సి రాజుపాళెంలో ఆకలిచావు జరిగింది.

ఈవిషయాలనుఎన్నోసార్లుప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికి తాలూకాలో ప్రభుత్వం కరువు పనులవిషయం ఎత్తనే లేదు. పైగా అక్కడక్కడా వున్న గంజికేంద్రాలను ఎత్తివేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు చెపుతున్నారు. ఈ విషాదవార్తవిన్న ప్రజానీకం నిర్వెరపోతున్నారు. వ్యవసాయకూలీలందరూ ఈగంజితోనే ప్రాణాలనిలబెట్టుకున్నారనుటలో ఏమాత్రం సందేహంలేదు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం యథార్థపరిస్థితులను గమనించకపోయినట్లయితే తాలూకాలో ఆకలిచావులు తప్పవని, అరాజకాలు ప్రబలుతాయని, వీటన్నిటికి ప్రభుత్వమే బాధ్యతవహించవలసి వుంటుందని హెచ్చరిస్తున్నాను"

'రాయలసీమ నుండి కరువు తొలగలేదు'

పెనుకొండ శాసన సభ్యుని ప్రకటన

అనంతపురం, సెప్టెంబరు 15

అనంతపురంజిల్లా పెనుకొండ శాసన సభ్యులు శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డి గారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

రాయలసీమలో కరువు ప్రమాదం తొలగినట్లేనని ప్రకటించడం బాధ్యతాయుత స్థానములోగల శంకరరెడ్డిగారి వంటి వారికి తగదు. వచ్చిన యేడాది వర్షాలుకూడ అన్ని ప్రాంతాలలోను కురవలేదు. కదిరి, పెనుకొండ తాలూకాలలో ముంగారిపంట ఇప్పటికే బొందుపోయినది. పెనుగొండ తాలూకాలో అన్ని ఫిర్కాలలోను పూర్తి పదును వర్షముకూడ రాలేదు. గంజి కేంద్రాలకు వచ్చేవారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నది. బ్రతుకు తెరువు లోపం వలనలు సాగిస్తున్నారు. కరువు పనుల అవసరం యెంతయినదీ కాదు అని అన్నారు.

గ్రామాలు తిరిగి ప్రజల పరిస్థితి విచారించితే యదార్థకరువు పరిస్థితి అర్థమవుతుంది. ఇది గమనించకుండా మంత్రిగారు ప్రకటించడం శోచనీయం. మంత్రిగారి ప్రకటనవైన ప్రభుత్వం కరువు నివారణ కృషి మందగించినట్లయితే గ్రామ పరిస్థితులు తీవ్ర పరిణామాలకు దారితీస్తాయని హెచ్చరిస్తున్నాను. పంటలబచ్చేవరకు కరువు నివారణకు ప్రభుత్వం ఇతోధికంగా పూనుకోవాలని గంజి కేంద్రాలు మూసివేయకూడదని కూలీలకు కరువు పనులు విరివిగా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుచున్నారు.

కరువుబాధకు తిరిగి గురైనజనం10లక్షలు

మదనపల్లె, సెప్టెంబరు 12

రాయలసీమలోకరువు తొలగిపోయినట్లేనని మంత్రి శ్రీ శంకరరెడ్డిగారు ప్రకటించడం సరికాదని ఆంధ్ర పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టీ అధ్యక్షుడు జింగ

నూతనాంధ్ర రాష్ట్రంలో ఆంధ్రేతర ఉద్యోగులు

స్వాబీసీతారాం విమర్శ

విశ్వయాశకుం, సెప్టెంబరు 17

"ఆంధ్రదేశానివారిని, వారాయను వగుపను మాటాడను గ్రహించను చేతకాని వారిని, ఆంధ్రరాజ్యంలో ఉద్యోగులుగా వేయుచున్నారు. ఈలాటి వారిలో చాలా మట్టుకు బాధ్యతగల పెద్ద ఉద్యోగస్థులు, రాజ్యం నడిపే ప్రముఖులు పీఠాలవుతారు. ఇట్టి వారిని నియమించుట వారికిని ఆంధ్రులకును కష్టకారణమగుచున్నది." అని స్వామి సీతారాం సేవక ప్రకటన చేశారు. ప్రకటనలో ఇలా తెలిపారు.

ఆంధ్రభావ కల్గిన వారిని వీరికి సహాయకులుగా ఉంచి వ్యవహార మంతయు ఆంధ్రములో నడుపునట్లు చూడవలెను. ఈ రెంటికి సమ్మతించని వారిని సెలవు పుచ్చుకోమని చెప్పవలెను.

ఆంధ్రము రాని ఈ కొద్దిమందికొరకు విదేశి భాషలో పరిపాలన జరుగుట ఆంధ్ర ప్రజానీకానికి అవమానమగుటయే గాక వట్టదాయకము, కాలయాపన, ధన వ్యయముకూడా కలుగును. పరిస్థితి ఆత్మగౌరవము కల ఆంధ్రులు చేతులు ముడుచుకొని నిలుబడి ఆంగ్లభాషా నిపుణులచేత తమ వ్యవహారములు జరిపించుకొనుట సహించేరరు. ప్రజాక్షేమము కు వ్యతిరేకముగా ఆంధ్రమునాని ఉద్యోగీయుల పౌరకర్యం కొరకు అన్యభాషలో పరిపాలన జరుగుచుంటే దానిని నిరోధించవలసివచ్చును. ఈ విషయమై వెంటనే తగు జాగ్రత్త తీసుకొనుట మంచిది.

శ్రీ పిల్లి గంగిశెట్టివి పెరోల్‌పై వదలాలి

ప్రభుత్వానికి శ్రీ కొరపాటి పట్టాభిరామయ్య అభ్యర్థన

మద్రాసు, సెప్టెంబరు 17

రాజోలు తాలూకా ముంగిలికుదురు గ్రామస్థులు, విశ్వేశ్వరాయిపురం కేసులో యావజ్జీవ శిక్షవిధించబడ్డ శ్రీ పిల్లి గంగిశెట్టిగారిని పెరోలుమీద వెంటనే విడుదల చేయాలని శ్రీ కొరపాటి పట్టాభిరామయ్యగారు హోం శాఖ డిప్యూటీ కార్యదర్శిని కలుసుకుని కోరారు.

ఈ విషయమై వీరు ముఖ్యమంత్రిని కూడ కలుసుకుంటున్నారు.

వరద బాధితులలోనై గంగిశెట్టిగారి కుటుంబం చాలా అవస్థలు పడుతున్నది. కుటుంబాన్ని చూడటానికిగాను గంగిశెట్టిగారు పెరోలు కోరుతున్నారు.

(వి. వి.)

ప్రజా సేవకులకే ఓట్లిచ్చిగెలిపించండి

మంగళగిరి పంచాయితీ ఎన్నికల సభలో విజ్ఞప్తి

మంగళగిరి, సెప్టెంబరు 17

గుంటూరుజిల్లా మంగళగిరి పంచాయితీ ఎన్నికల సందర్భంలో నిన్నను బహిరంగసభ జరిగింది. స్థానిక కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ రాఘవరావు కోటేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు.

శాసనసభ్యులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ఉపన్యసిస్తూ రాష్ట్ర అవతరణ జరుగనున్న యీసమయంలో కాంగ్రెసు కడతర అభివృద్ధివిరోధక ముఠాలు ప్రజల సమస్యలను పదలేసి పదవులపంపకంలో యేవిధంగా పేచీలు పడుతున్నారో వివరించారు. ప్రజల యొక్క దైనందిన సమస్యలపై కమ్యూనిస్టుపార్టీ సాగిస్తున్న కృషి ప్రజలకు తెలియనిదికాదు అని అన్నారు.

తరువాత రానున్న పంచాయితీ ఎన్నికలలో ప్రజాసేవకులగు కమ్యూనిస్టు, కమ్యూనిస్టుపార్టీచే బలపరచబడుతున్న అభ్యర్థులకే ఓట్లిచ్చి గెలిపించ వలసిన ఆవశ్యకతను గురించి శ్రీ రాఘవరావు కోటేశ్వరరావు, శ్రీ ఊరే కోటేశ్వరరావుగార్లు మాట్లాడారు.

సభలో వచ్చిన ప్రశ్నలకు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ఉచిత రీతిని సమాధానాలు చెప్పారు.

సెక్రటరీ శ్రీ రాటకొండ వరసింహారెడ్డిగారు ఒక ప్రకటన చేశారు.

రాయలసీమలో మొత్తం పదిలక్షల జనాభాగల ఆరు తాలూకాలలో ఈ సారికూడ అతి ప్రధానమైన మెట్ట పంటలు చాలవరకు పోయాయని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం వారు కనీసం ఆరు నెలలైనా గంజి కేంద్రాలు నడపాలని, పరిశీలన జరిపి, అంచనాచేసిన కరువు పనులు ప్రారంభించాలని కోరారు.

పెప్సురాష్ట్రంలో దారుణ పరిస్థితులు

ప్రజాసభలో పలువురి సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16

పెప్సురాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలనను మళ్ళీ ఆరునెలలపాటు పొడిగించడానికి దేశీయ వ్యవహారాల మంత్రి డాక్టర్ కట్జూ ప్రతిపాదించిన తీర్మానం నేడు ప్రజాసభలో ఆమోదించబడింది.

పెప్సు రాష్ట్రంలో వెనువెంటనే సాధారణ ఎన్నికలను జరిపించాలని కోరుతూ కమ్యూనిస్టుసభ్యుడు డాక్టరు చెలికాని రామారావుగారు ప్రతిపాదించిన ప్రత్యామ్నాయ తీర్మానం ఓటింగుకు పెట్టబడి వీగిపోయింది. డాక్టర్ రామారావుగారి ప్రతిపాదనకు 28 మందిసభ్యులు అనుకూలంగా ఓటు చేశారు.

ఈ తీర్మానం ఇంతకు ముందు స్టేట్స్ కౌన్సిల్లో ఆమోదించబడిన విషయం పాఠకులకు తెలిసినదే.

చర్చకు డాక్టర్ కట్జూ సమాధానం చెపుతూ పెప్సులో ఎన్నికలు జరపకుండా వాయిదా వేయాలన్న దృష్టి ప్రభుత్వానికి లేదన్నారు. అయితే ఫలానా తేదీలోపున జరుపుతామని మాట యివ్వడానికి మాత్రం తాము సిద్ధంగా లేకున్నారు.

వెంటనే ఎన్నికలు జరపాలి

డాక్టర్ చెలికాని రామారావుగారు మాట్లాడుతూ పెప్సు రాష్ట్ర శాసనసభకు వెంటనే ఎన్నికలు జరపాలన్న తన ప్రత్యామ్నాయ తీర్మానాన్ని దేశీయ వ్యవహారాల మంత్రి తన తీర్మానంలో పొందు పరచాలని కోరారు. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో కార్మిక, కర్షకుల ప్రయోజనాలకు విరుద్ధమైన, సహించరాని నిరంకుశ పరిపాలన కలదని ఆయనన్నారు.

సర్దార్ హుకుమ్‌సింగ్ (పెప్సు) మాట్లాడుతూ ఎన్నికల సవరణబిల్లు తయారైనదనీ, డీలిమిటేషన్ ప్రతిపాదనలు కూడా త్వరలోనే ప్రకటించబడనున్నాయనీ ఇలాంటి పరిస్థితిలో యింకా ఎన్నికలను వాయిదావేయవలసిన అవసరం ఏమిటని ప్రశ్నించారు.

తుపాకి చూపెట్టి భూమి శిస్తు వసూలు

పెప్సులోని పరిస్థితులను సర్దార్ హుకుంసింగు వివరించుతూ అక్కడ భూమిశిస్తు రైతులవద్ద తుపాకీచూపెట్టి బలవంతంచేస్తున్న దారుణ పరిస్థితులున్నాయని తెలిపారు. ప్రభుత్వం తన పరిపాలనలో కులమత తత్వాలనుప్రవేశపెట్టినదని ఆరోపించారు.

సారంధర్ దాస్ (పి. యస్. పి-బరిస్సా) మాట్లాడుతూ పెప్సులో రాష్ట్రపతి పరిపాలనను అడ్డు పెట్టుకొని కాంగ్రెసు బలాన్ని సంఘటిత పరచుకొంటున్నారని విమర్శించారు.

శ్రీ రాజభోజ్ మాట్లాడుతూ పెప్సులోని రాష్ట్రపతి పరిపాలనక్రింద నిన్ను జాతులవారు నానాయాతనలు పడుతున్నారన్నారు.

చర్చకు డాక్టర్ కట్జూ సమాధానం చెపుతూ ఒక్క రాష్ట్రంలో కూడా కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని కాంగ్రెసు సహించలేక పోతున్నదని పలువురు చేసిన విమర్శకు ఆధారం లేదన్నారు. పెప్సులోని యదార్థ పరిస్థితులను ప్రచురించకుండా పత్రికలపై ఆంక్షను విధించారన్న ఆరోపణ కూడా నిజం కాదన్నారు.

ఆంధ్ర ఉత్కళ సరిహద్దు సమస్య

గంజాంజిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి ప్రకటన

బరంపురం, సెప్టెంబరు 15

గంజాంజిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ హరిహారదాస్ ఎం. ఎల్. ఎ. ఆంధ్ర ఉత్కళ సరిహద్దు సమస్యపై ఇటీవల కమ్యూనిస్టుపార్టీ మీద జరుగుతున్నదుష్ప్రచారాన్ని నిరసిస్తూ, ఈసరిహద్దు సమస్య ప్రజాస్వామ్య పద్ధతులలో పరిష్కరించాలనే తాము ఆసిస్తున్నట్లు ఒక ప్రకటనచేశారు.

ప్రకటనలో వారిలా తెలిపారు:

కేంద్ర రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీలు ఆంధ్ర ఉత్కళ సరిహద్దు సమస్యపై ఒక నిర్దిష్టమైనపాలసీని నిర్ణయించాయి. ఆంధ్ర ఉత్కళ సరిహద్దు సంస్కరణ సమస్య ప్రజాస్వామ్య పద్ధతులలో పరిష్కరింప బడాలంటే ప్లెబిసైటు ద్వారాగాని, లేదా కేంద్ర సరిహద్దుసంఘ పరిశీలనద్వారా గాని జరగాలి ప్రస్తుతానికి నిర్వివాద ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్ర అవతరణానంతరం ఆంధ్ర ఉత్కళ రాష్ట్రాల ప్రజానీకం శాంతంగా తమ తమ న్యాయమైన హక్కులను ప్రకటించుకొని సోదరభావంతో పరిష్కరించుకోవాలి. ఇంతకంటే వేరే ప్రజాస్వామ్యపద్ధతి లేదనే చెప్పాలి.

ఈ దృష్టితోనే ఒరిస్సా పార్లమెంటు సభ్యులు ఒరిస్సా ప్రభుత్వాన్ని ఈ సమస్యపై పూర్తి వివరాలను పంపమని కోరుతూ తంతి పంపినారు.

ఆ తంతిలో విజయచంద్రదాస్ సంతకం చేశారు. ఈ విషయానికి భిన్న భాష్యాలనిస్తూ ఉభయ రాష్ట్రపత్రికలు వార్తలు ప్రకటించాయి. ఈ పత్రికల వార్తలను ఆధారంగా తీసికొని బరంపురం ఆంధ్ర నివాసులలో కొందరు పార్లమెంటులో ఆంధ్ర బిల్లు చర్చించకపుడు ఆంధ్రులన్యాయమైన డిమాండులను ఖండించుటకు ఒరిస్సా సభ్యులు ఒక కమిటీని ఏర్పరచినారని లేనిపోని ప్రచారం చేశారు.

పూర్తిగా నిరాధారమయిన యీ అభియోగాలు కేవలం కమ్యూనిస్టు పార్టీని ప్రజలముందు న్యూనత చేయాలనే కుయుక్తుము తప్ప మరొకటి కాదు. పైన ఆరోపించబడిన విధంగా ఒక కమిటీ యేర్పడ్డముగాని, శ్రీ విజయచంద్రదాసు ఆంధ్రుల కోర్కెలను యేవిధంగా సైతం ఖండించడము గాని జరుగలేదని కమ్యూనిస్టుపార్టీ స్పష్టం చేస్తున్నది.

ఉద్యోగాలు, విద్య, తదితర విషయాలో అల్పసంఖ్యాకుల హక్కులపై దాడిజరుపబడుతున్న కార్యక్రమమును గాని యేపంథాను గాని కమ్యూనిస్టు పార్టీ సహించదని అందరకు తెలిసినదే. కాబట్టి శ్రీ విజయచంద్ర దాసుగారిపై జరుగుచున్న యీ దుష్ప్రచారాన్ని, ప్రజలు విశ్వసించరాదని హెచ్చరిస్తున్నాను.

రేడియో

సెప్టెంబరు: 20 ఆదివారం

విజయవాడ (357.1 మీటర్లలో)
ఉదయము: 6-55 స్వాగతం 7-0; (తె. వా); 7-15 మద్రాసు కలె; 7-30 గీత్; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 1-40 (హిం. వా); 1-50 (తె. వా); 4-0 బొమ్మరిల్లు; సాయంత్రం: 5-30 చిన్నకోట రిక్షాణి: వీణ; 5-50 వాసా పద్మనాభం; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-15 గీతావళి: బి. రవీంద్రనాథ్; 6-30 గ్రామస్థుల కార్యక్రమము; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమము; ప్రతిమాదేవి (రెండవ భాగము); 7-30 భజన్; 7-45 లలితచిత్రము; 8-0 వాసా పద్మనాభం; 8-30 చిన్నకోట రుక్మిణి: వీణ; 9-0 (ఆం.వా); 9-15 గీతావళి: బి. రవీంద్రనాథ్; 9-30 సమాప్తి.

మద్రాసు (బి) (270.8 మీటర్లలో)
ఉదయము: 6-55 స్వాగతము; 7-0 (తె. వా); 7-15

అమెరికా శాంత్యభిలాషతో రష్యా సహకరించాలంట

ఐ. రా. స. సమావేశంలో డల్లెస్ ప్రసంగం

న్యూయార్క్, సెప్టెంబరు 17

ఈవేళ ఐ. రా. స. సర్వసభ్య సమావేశం, శ్రీమతి విజయలక్ష్మి అధ్యక్షతన్రింద తిరిగి ప్రారంభమైంది. "అంతర్జాతీయ ఉద్రిక్తతను తొలగించే ఉపాయాలను ఆలోచించేందుకు అమెరికా సిద్ధంగా ఉన్నది. సోవియట్ మాతో సహకరించాలి" అంటూ అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ ప్రసంగించాడు.

ఈ విషయాన్ని ఐసన్‌హోవర్ ఇటీవలకే స్పష్టంచేశాడనీ, "శాంతిసాధనకు మార్గమేదైనా ఎన్నటికీ విరమింపు"నీ, చెబుతూ, "కాని, ఇతరుల సహకారం లేనిది అది సాధ్యం కాదు"న్నాడు.

తన కుతంత్రాలను రష్యా, చైనాలకు అంటగట్టే యత్నం

కొరియా విషయం మాట్లాడుతూ ఇలా అన్నాడు:

"ఉత్తర కొరియాను తమ చేతిలో ఉంచుకొని రష్యా, చైనాలు సాధించదలచుకుంటున్న కోర్కెలను ఆ రెండు దేశాలూ విసర్జించుకోవాలి. అప్పుడే ఉత్తర, దక్షిణ కొరియాలను ఏకంచేసి, కొరియా వ్యవహారాలను కొరియన్లే స్వేచ్ఛగా నిర్వహించుకోగల పరిస్థితి తేర్పడగలవు."

కొరియా రాజకీయ సమావేశాన్ని ప్రారంభించేందుకు ఆహ్వానదారులు అక్టోబరు 28 వ తేదీఅనీ, అయినప్పటికీ ఇంకవరకు దానికి సంబంధించిన సన్నాహాలేవీ జరగలేదనీ అన్నాడు.

"దీనినిబట్టి యుద్ధవిరమణను నిజంగా అమలుజరిపి, తమ సేనలను కొరియా నుండి తొలగించి, స్వతంత్ర, విశ్వ కొరియా నిర్మాణానికి అవకాశాలు కలిగించే ఉద్దేశం కమ్యూనిస్టులకు నిజంగా ఉన్నదాఅని అనుమానించ వలసి వస్తూంద"న్నాడు.

ఆస్ట్రియా సమస్యా పరిష్కారానికి కూడా రష్యా, ఇదేవిధంగా అటంకాలు కలిగిస్తున్నదని ఆరోపించాడు. "ఆ సమస్యా పరిష్కారానికై నాలుగు అగ్రరాజ్యాలూ సమావేశం కావాలన్న సూచనను సోవియటు స్వీకరించలేద"న్నాడు.

"మధ్య, తూర్పుయూరప్ దేశాల పరిస్థితి చాల ఆందోళనకరం," అని అంటూ, అక్కడి ప్రజలు స్వతస్సిద్ధంగా మత ప్రవృత్తి కలవారనీ, దానిని వారెన్నటికీ త్యజించరనీ అన్నాడు.

"అటువంటి ప్రజలు తమ ఇష్టపూర్వకంగా ఏర్పరచుకొన్న ప్రభుత్వాల పాలనకిందే ఉండాల" నేదే అమెరికా దృఢనిశ్చయమట.

విప్లవాలను ఎగుమతిచేయడమూ, కల్లోలాలను, దౌర్జన్య చర్యలను రెచ్చగొట్టడమూ అసలు అమెరికా సిద్ధాంతంలోనే లేదట. "శాంతియుత పరిణామాలయందే మా నమ్మకం"అని అన్నాడు.

సమితి ప్రణాళికను మార్చే పన్నాగం

ఐ. రా. స. సారథ్యసంఘం గత రాత్రి సమావేశమై సమితి కార్యక్రమములో ఏయే అంశాలు చేర్చాలన్న విషయమై చర్చించింది.

సమితి ప్రణాళికను మార్చేందుకు, ముఖ్యంగా దీంట్లో (అగ్రరాజ్య ఏకగ్రీవాంగీకార) సూత్రాన్ని తొలగించేందుకు 1955 లో ఐ. రా. స. ప్రత్యేక సమావేశం జరపాలని బ్రిటన్, అమెరికాలు ఒక ప్రతిపాదనను ప్రవేశపెట్టాయి. ఐ.రా.స. ప్రతిష్ఠను, అధికారాన్ని మంటగలిపేందుకు డల్లెస్ పన్నిన పన్నుగడే ఇది అని సోవియట్ ప్రతినిధి జేకబ్ మాలిక్ తీవ్రంగా విమర్శించాడు. పోలెండు ప్రతినిధి కాట్జుస్కీ కూడా ఈ ప్రతిపాదనను ఖండించాడు. రెండవ ప్రపంచ యుద్ధంనాటి బర్మా, ఇటలీ యుద్ధ ఖైదీలను రష్యా అట్టిపెట్టి ఉంచిందని ఆరోపిస్తూ, ఆవిషయమై దర్యాప్తు జరపాలని మరొక ప్రతిపాదన చేశారు. ఇది నీచారోపణ అని సోవియట్ ప్రతినిధి ఖండించాడు.

ఓటింగులో ఈ రెండు ప్రతిపాదనలూ, 12-2 ఓట్లతో, కార్యక్రమంలో చేర్చలేదట.

ఈవేళ సర్వసభ్య సమావేశంలో కూడా ఈ రెండు ప్రతిపాదనలు వస్తాయి. సోవియట్ ప్రతినిధి మాలిక్ ఈవేళ మాట్లాడుతూ, అమెరికా తన అసలు ఉద్దేశాలను దాచి పెడుతూంద న్నాడు. "దీంట్లో సూత్రం ఎంత ముఖ్యమైనదో అందరికీ తెలుసు అలాంటి ప్రస్తుత పరిస్థితులలో దానిని రద్దుచేయాలని కోరడం నిష్ప్రయోజన"మని అన్నాడు.

దక్షిణాఫ్రికా సమస్యపై చర్చకు ఐ. రా. స. సమ్మతి

న్యూయార్క్, సెప్టెంబరు 17

దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న జాత్యహంకార విధానాల సమస్యను తన కార్యక్రమంలోకి చర్చించేయకు ఐ. రా. స. సర్వసభ్య సమావేశం నేడు 47-7 ఓట్లతో నిర్ణయించింది. 7 గురు తటస్థంగా ఉన్నారు.

దక్షిణాఫ్రికా ప్రతినిధి ఈ తీర్మానాన్ని తీవ్రంగా ప్రతిఘటించాడు. ఐ. రా. స. సమావేశాల్లో లోగడ వాదించినట్లే ఇప్పుడుకూడా, ఆ సమస్యను చర్చించే అధికారం సమితికి లేనే లేదని ఆతడు వాదించాడు. దక్షిణాఫ్రికా జాతుల విధానాన్ని గురించి దర్యాప్తు చేసేందుకు నియమింపబడిన ఉపసంఘం తయారుచేసిన నివేదిక అక్రమమనీ, దానిని కూడా చర్చకు పెట్టకూడదని వాదించాడు.

చర్చ సందర్భంలో భారత ప్రతినిధి రాజేశ్వర దయాల్ మాట్లాడుతూ, ఐ. రా. స ఇది వరకే సమస్యను పలుసార్లు చర్చించిందనీ, ఇంతవరకు ఐ. రా. స. నిర్ణయాలను దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఏమాత్రం లెక్కచేయలేదని వివరించాడు.

శ్రీ కొరపాటి ప్రమాణ స్వీకారం

శాసన సభ్యుడుగా

మద్రాసు, సెప్టెంబరు 17

రామచంద్రపురం నియోజక వర్గం నుండి ఎన్నికయిన కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కొరపాటి పట్టాభిరామయ్యగారు ఇవాళ సాయంకాలం 3 గంటలకు మద్రాసు శాసనసభ స్పీకరు ఎదుట ప్రమాణస్వీకారం చేశారు. (వి. వి)

తుంగభద్ర ప్రాజెక్టుపై ఢిల్లీ సమావేశం

ఆంధ్ర ప్రతినిధి శ్రీ చక్రవర్తి

మద్రాసు, సెప్టెంబరు 17

తుంగభద్ర ప్రాజెక్టు నిర్వహణ, విద్యుచ్ఛక్తి పంపకం సమస్యలను చర్చించేందుకు రేపు ఢిల్లీలో జరగనున్న సమావేశానికి ఆంధ్ర ప్రతినిధిగా శ్రీ యస్. చక్రవర్తి వి. సి. యస్ గారు నియమించబడ్డారు.

ఉమ్మడి రాష్ట్ర ప్రతినిధులుగా ఇరిగేషన్ చీఫ్‌ఇంజినీర్ శ్రీ యల్. వెంకటకృష్ణయ్యర్, విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజినీర్ శ్రీ బి. ఆర్. సోమయాజులు గారలను ప్రభుత్వం నియమించింది. వారంతా నేటి ఉదయం ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.

కొరియాలో భారత సిపాయి మరణం

ఫిరంగిగుండు ఆకస్మిక ప్రేలుడు ఫలితంగా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17

కొరియాలో భారత కాపలా సేనకు చెందిన సిపాయి డ్రైవర్ పాట్టా, ఆతడు పనిచేస్తున్న ప్రాంతంలో భూమిలో నున్న ఫిరంగిగుండు ఆకస్మికంగా ప్రేలిందున, గాయాలు తగిలి మరణించాడు. సైనిక గౌరవంతో ఆయన భౌతిక దేహానికి అంత్యక్రియలు జరిగాయి.

శ్రీ ప్రకాశం సమస్యపై ఢిల్లీ చర్చల వివరణ

(1 వ పేజీ తరువాయి)

పూర్వం సహకారంతో ప్రజాసోషలిస్టు పార్టీ నాయకులు కాంగ్రెసు ప్రభుత్వంలో చేరదలచుకొని సంప్రతింపులు జరిపినప్పుడు కూడా పార్టీ వ్యక్తిత్వ సమస్యపైనే ఆ సంప్రతింపులు విఫలమైన విషయం పాఠకులకు విదితమే. సహకారి తన ప్రభుత్వంలోకి ప్రజాసోషలిస్టు నాయకులను ఇద్దరిని ముగ్గురిని తీసుకోడానికి కూడా అంగీకరించారు. అయితే పార్టీ ప్రాతిపదికపై గాక వ్యక్తిగతంగా మాత్రమే తీసుకోడానికి ఆయన సమ్మతించారు. ఇది పార్టీ వ్యక్తిత్వానికి, పార్టీ భవిష్యత్తుకు దెబ్బతగులుతుందనే దృష్టితో ప్రజాసోషలిస్టు నాయకులు ఆనాడు తిరస్కరించారు. అవకాశం వచ్చిన వ్వడు వొత్తిడితెచ్చి పార్టీ ప్రాతిపదికపై కాంగ్రెసుతో మిశ్రమ మంత్రివర్గంలో చేరడానికి వేచివుండటానికి వారప్పుడు నిశ్చయించుకున్నారు.

ప్రస్తుతం ఆంధ్రలో తమకున్న కీలక స్థానం దృష్ట్యా కాంగ్రెసుతో చేరమాడటానికి చిక్కిన "మహదవకాశాన్ని" ప్రకాశంగారు ముఖ్యమంత్రి పదవిపై మోజుతో తొందరపడి పాడుచేశారని కృపలానీవర్గం తీవ్రమైన బాధను వ్యక్తపరచింది.

ప్రకాశంగారు ప్రస్తుతం తీసుకొన్న వైఖరిని అమోదించడం వలన ప్రజాసోషలిస్టుపార్టీ పదవులకోసం పార్టీ సిద్ధాంతాలకు స్వస్తి చెప్పడానికి కూడా సిద్ధపడుతుందని ప్రజల్లో తీవ్ర ప్రతికూల అభిప్రాయం ఏర్పడగలదనే భావంతోనే కార్యవర్గం చివరకు పంతులుగారిని "విడుదల" చేయడానికి నిరాకరించింది.

తెరవెనుక భాగోతం కొనసాగింపు

అయితే పార్టీ తీర్మానాన్ని పత్రికా విలేఖరులకు ఆచార్య కృపలానీ వివరించిన ధోరణిని పరిశీలించితే తెరవెనుక యింకా ఏదో కుంభకోణం జరుగుతున్నట్లే కనపడుతోంది. పార్టీ సభ్యులుగానే ఆంధ్ర మంత్రివర్గ నాయకత్వం ప్రకాశంగారికి లభింపజేయడానికి రాజీబేరాలు సాగుతున్నట్లు ఇక్కడ రాజకీయ వర్గాల్లో భావించబడుతోంది. రాయబారాలకు యింకా అవకాశం ఉండేట్లనే తీర్మానం చేయబడింది.

అయితే మరోవైపున కృపలానీ పార్టీ ప్రతిష్టను, తమ నిజాయితీని రుజువు పరచుకోనేందుకు వీలుగా పత్రికా విలేఖరులతో మాట్లాడారు.

ఒకపార్టీ సభ్యుడు మరొకపార్టీలో అనుబంధ సభ్యుడుగానూ, లేక స్వతంత్రుని హోదాలోగాని చేరడం అసంగతమైన విషయమన్నారు. ఒక వ్యక్తి స్వతంత్రుడైతే ఆతడు ఏపార్టీపట్ల తన విధేయతను కలిగిఉంటాడని ప్రశ్నించారు. అవసరమనుకుంటే ప్రకాశంగారుగానీ, మరొకరుగాని పార్టీని విడిచిపెట్టి కాంగ్రెసులోచేరడానికిగాని లేక మరొకటి చేయడానికి పూర్తిస్వేచ్ఛ ఉన్నదన్నారు. అయితే అలాంటివారితో తమ పార్టీ కాసు మాత్రంగానైనా సంబంధం ఉంచుకోడానికి వీలులేని విషయమన్నారు. ప్రకాశంగారికి కాంగ్రెసువారు చేసిన సూచనల్లాంటివి అసలు జరిగితే మనదేశ రాజకీయరంగమే కలుషితం కాగలదన్నారు. అంతకంటె నూటిగా మీకు ముఖ్యమంత్రి పదవిని కట్టబెడతాం మీ పార్టీని వదలి మా పార్టీలో చేరండని ప్రకాశంగారితో వారు చెప్పివుంటే బాగుండేదన్నారు.

అయితే 'కాంగ్రెసులో కలసి పార్టీ ప్రాతిపదికపై మిశ్రమ మంత్రివర్గం స్థాపించడానికి తాము సిద్ధంగా వున్నామంటూ; ప్రకాశంగారే నాయకుడు కావాలన్న మరకు తాము పిట్టమని చెప్పారు.

కార్యవర్గం తీర్మానంలో ప్రకాశంగారు అంగీకరించబడ్డారని కూడా కృపలానీ పత్రికలవారితో తెలిపారు.

కార్యవర్గం తీర్మానంపై వ్యాఖ్యానించడానికి ప్రకాశంగారు నిరాకరించారు. "ఏమి జరుగుతుందో వేచి చూడండి" అని మాత్రం అన్నారు.

దీనినిబట్టి కూడా రాయబారాలు తెరవెనుకకు సాగుతున్నట్లు, పార్టీ ప్రతిష్టను భంగపరచిన ప్రకాశంగారిచర్యను సరిదిద్దడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని కొందరు వూహించుకుంటున్నారు.

అయితే ముఖ్య మంత్రి పదవి విషయంలో ప్రకాశంగారి బలహీనతను పూర్తిగా తెలిసిన కాంగ్రెసు నాయకత్వం మరొక విధంగా భావిస్తున్నది. ప్రకాశంగారు చివరి నిమిషంలో కేవలం 'తిరుబాటుతనంతో' 'ప్రజా సోషలిస్టుపార్టీకి సలాం కొట్టడానికి ఏ మాత్రం వెనుదీయడని తెలుస్తోంది.

విదేశాంగ విధానంపై ప్రజాసభలో చర్చ

(మొదటి పేజీ తరువాయి)

కాశ్మీర్‌లో అనేక ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి వస్తితులను అనుపులోకి తీసుకువచ్చిన నూతన కాశ్మీర్ ప్రభుత్వాన్ని బలపరచ వలసిందిగా స్వతంత్ర ఆంధ్ర సభ్యుడు లంకా సుందరంగారు కోరారు.

గత ఆగస్టు తొమ్మిదిన సభలంలో తగు చర్యలు తీసుకొనక పోయివుండినట్లయితే ప్రధాని నెహ్రూ కాశ్మీర్ విధాన మంతా బుగ్గిపాలయేది. ఇది దృష్టిలో పెట్టుకుని కాశ్మీర్‌లోనా బయటనైనా విధ్వంసక కృత్యాలను కనిపెట్టివుండాలని సుందరంగారు హెచ్చరించారు. కాశ్మీర్ భూభాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించినతకాలం, అది దానిని తిరిగి ఇచ్చివేయునంతకాలం, కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరగదని చెప్పాలని సుందరంగారు కోరారు.

అమెరికా ధోరణి అనాలోచితం

కొరియా రాజకీయ సభలో భారత దేశానికి స్థానంలేకుండా చేయాలనే అమెరికా నిర్ణయం తెలిసి తక్కువదనీ, రాజనీతి దూరమనీ నామినేట్ చేయబడిన సభ్యుడు ఫ్రాంక్ ఆంథోనీ అన్నాడు. భారత దేశం కొరియా రాజకీయ సభలో పాల్గొనని వుంటే చర్చలలో అవసరమైన ప్రశాంతత సామరస్య వాతావరణం ఏర్పడేదని ఆంథోనీ అన్నాడు. దక్షిణాఫ్రికాలో మలాన్ నీతినీ, ఆఫ్రికా ఇతరభాగాల్లో బ్రిటిషు వలస అధిపతుల విధానాన్నీ విమర్శించుతూ, భారత దేశం జాతివివక్షతా విధానాన్ని నిమ్మర్షగా ఖండించాలని ఆంథోనీ అన్నారు. ఆఫ్రికా ప్రజలు భారత దేశాన్ని తమను బలపరచే మొనగాడు దేశంగా ఎంచుకుందని అన్నారు.

టీహార్ కాంగ్రెసు సభ్యుడు రామ్ సుభాగ్ సింగ్ ఇలా అన్నారు:

"అమెరికా, దాని తొత్తు దేశాలు కొన్ని భారతదేశంపైన చాంగ్-కై-షేక్ వైశాను, దక్షిణ కొరియాను, పాకిస్తాన్‌ను, కొంతవరకు సయామ్‌ను ఉసిగొల్పుతున్నారు. కాని ఈ చర్యలు ఉసి కొల్పుతున్న దేశాల కేలాంటి మేలునూ కూర్చలేవు.

"కాశ్మీర్‌పైన పాకిస్తాన్ దండయాత్రికులను నిశ్శేషంగా తరిమివేయిందే ప్లెబిసైట్ వుండబోదని ప్రధాని హామీ ఈయాలని కోరుతున్నాను."

ఆచార్యకృపలానీ, పీపుల్స్ ముఖర్జీలు భారతదేశం కామన్వెల్త్‌లో ఉండటాన్ని ఆక్షేపించిన విషయాన్ని పేర్కొంటూ యు. పి. కాంగ్రెసు సభ్యుడు కల్నల్ బి. హెచ్. జైదీ భారతదేశం ఒంటరిగా ఉండరాదని అన్నారు.

"కామన్వెల్త్‌నుండా వెయ్యాలుండవచ్చు. కాని నీకు తెలియని వెయ్యాల కన్నా తెలిసిన వెయ్యాలుండటం మంచిది" అన్నారు.

కాశ్మీర్ జాతీయ మహాసభకు చెందిన మౌలానా మహమ్మద్ మసూదీ భారత విదేశాంగ విధానాన్ని పొగిడారు. నిర్భయంగా అది శాంతి స్నేహ విధానం అవలంబించిందన్నారు. షేక్ అబ్దుల్లా ఘటనలను విచారించడానికి ఒక విచారణ సంఘం ఏర్పడవలాలని మసూదీ కోరారు.

ఎన్నడో 1948 లోనే షేక్ అబ్దుల్లా "స్వతంత్ర కాశ్మీర్" ప్రసక్తి తెచ్చాడని, కాశ్మీర్ జాతీయ మహాసభకు చెందిన యస్. యస్. ఫతేవార్ వెల్లడిచేశారు. ప్రస్తుత ప్రజాసభ సమావేశానికిపూర్వం తాను షేక్ అబ్దుల్లాతో మాట్లాడుతున్నపుడు, కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి అది స్వాతంత్ర్యంగా వుండటం కన్నా మరోమార్గంలేదని చెప్పాడని తెలియజేశారు.

భారతదేశాన్ని బహిరంగంగా షేక్ అబ్దుల్లా అనేక సార్లు నిందించాడు. కాశ్మీర్‌లో దుస్థితినుండి ప్రజల మనస్సులను మరలించడానికే ఆతడిదంతా చేశాడు. ప్రస్తుత కాశ్మీర్ ప్రభుత్వం కాశ్మీర్ నేగాక, భారత - పాకిస్తాన్‌నుండి కూడా రక్షించుతుంది - అని ఫతేదార్ అన్నారు. మసూదీ ఆడిగిన విచారణ సంఘాన్ని గురించి చెబుతూ "ఆయన చేసిన ఆరోపణలలో ఏమైనా సత్యముంటే, విచారణకమిటీని వేయండి. కాని పాకిస్తాన్ పత్రికల్లోను విదేశ పత్రికల్లో అభూత కల్పనలను ప్రచురించబడుతున్నాయి" అని అన్నాడు.

హిందూమహాసభ సభ్యుడు దేశపాండే మాట్లాడుతూ, జమ్మూ-కాశ్మీర్ భారతదేశంలోని భాగమనీ, ప్లెబిసైట్ నిర్వాహణ అభిప్రాయాన్ని వదలుకోవాలనీ అన్నారు.

భారత విదేశాంగ విధాన విజయానికి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ సమితి అధ్యక్షురాలుగా ఎన్నుకోబడుటయే నిదర్శనమని శ్రీమతి అమ్ము స్వామినాథన్ అన్నారు.

కాశ్మీర్ భూభాగమైన అక్సాయ్‌చిన్‌ను చీనా ఆక్రమించుకున్నదనీ, అందులో విదేశాలవారు ప్రయాణాలు నిర్మాణాలనీ, అవి తగిన చర్చేదా కాకపోవటమే వుండరాదని డాక్టర్ సత్యనారాయణ సిన్హా అన్నారు. వాటిని భారతదేశం తిరిగి సంపాదించాలని సిన్హా కోరారు.

పశ్చిమ దేశాల యుద్ధోన్మాదులకు వ్యతిరేకంగా ఆసియా దేశాలు ఒక పెడతేరుగా నిర్మించి వాటికి భారతదేశం నాయకత్వం వహించాలని, పేజీ వల్ డెమాక్రటిక్ గ్రూప్‌కు చెందిన శ్రీమతి అన్నమాస్కరీన్ అన్నారు.

చైనాను ఐ. రా. స లో చేర్చుకోవాలని బొంబాయి కాంగ్రెసు సభ్యుడు జోచిమ్ ఆల్వా కోరాడు ఆయన ఇంకా ఇలాఅన్నారు.

దురాక్రమణ సహించబోము

"కమ్యూనిజం అంటే మనకెట్టి అభిప్రాయాలున్నప్పటికీ, సోవియటు, భారతదేశం, చైనాలు ఆసియాలోకల్లా పెద్ద దేశాలు. వాటిలో దేనిపైనా దురాక్రమణను మనం సహించబోము."

స్వతంత్ర కాశ్మీర్ నినాదం ఆచరణ యోగ్యమని శ్రీ రామానంద తీర్థ అన్నారు. కాశ్మీర్‌లో ఇప్పుడు జరిగే మార్పులు బందీగావున్న షేక్ అబ్దుల్లామనస్సు మార్చుకునేటట్లు చేయగలవని తాశాశించుతున్నవనిఅన్నారు. అటుపాకిస్తాన్‌తో ఇటుభారతదేశానితో అనుబంధింపబడటం తప్ప కాశ్మీర్‌కు మరోమార్గం లేదని ఆతడు గ్రహించాలన్నారు.

ప్రపంచమంతటా ముఖ్యంగా మధ్య ప్రాచ్యంలో, ఆగ్నేయ ఆసియాలో భారతదేశ విదేశాంగ విధానం గురించి విరివిగా ప్రచారం చేయాలని డాక్టర్ ఎ. ఎ. కృష్ణస్వామిగారు కోరారు.

నెహ్రూ - సమాధానం

చర్చకు సమాధానమిస్తూ ప్రధాని నెహ్రూ ఇలా అన్నారు:

"నేడు ప్రపంచంలో ప్రధాన సమస్యలు రెండు. ఒకటి జర్మనీ భవిష్యత్తు. రెండవది దూరప్రాచ్య భవిష్యత్తు. ఈ రెండూ కూడా పునరాయుధ దారణ సమస్యతో ముడిపెట్టబడి వున్నాయి.

"అటం, హైడ్రోజన్ బాంబులు వచ్చాయి గాబట్టి నేడు ఆయుధవిముక్తవ సమస్య చాలా ప్రముఖ సమస్య."

విశ్వరాజ్య సమితి ప్రణాళికను మార్చాలనే విషయాన్ని గురించి మాట్లాడుతూ నెహ్రూ ఇలాఅన్నారు.

"ఈ విషయమై అనేక సూచనలున్నాయి. కొన్ని మంచివీ వున్నాయి. కొన్ని చెడ్డవీ వున్నాయి. విశ్వరాజ్య సమితి అన్నిరాజ్యాల సంఘంగా ఏనో కొన్ని దేశాల సంఘంగా మార్చాలనే ధోరణి ఒకటే కన్పడుతుంది. ఆ కొన్ని దేశాల సంఖ్య ఎంతఅనేది కాదు ప్రశ్న. అదే గనుక సంభవించితే మిగిలిన దేశాలు మరో విశ్వరాజ్య సమితి ఏర్పరచు తాయి. అప్పుడు రెండు ఐ. రా. స. ఉంటాయి.

"అగ్రరాజ్యాల మధ్య అధికారం సమానంగా పంచబడనంతమాత్రాన, వారు యుద్ధంతోను యుద్ధపు బెదరింపుతోను ఇతరులను లొంగదీయరాదు. ఇందుకు యుద్ధం జరుగుప్రదమైన సాధనమని తెలివిగల వాడెవ్వడూ అనుకోడం లేదు. అందుచే యుద్ధంకన్నా ఇతర మార్గాలకోసం అన్వేషించడమే మంచిది."

కామన్వెల్త్‌తోటి భారతదేశ సంబంధం గురించి చేసిన విమర్శలకు సమాధానమిస్తూ అది భారత దేశానికి చాలా మేలు చేసిందనుటలో తప్పుపట్టి సందేహం లేదని నెహ్రూ అన్నారు.

కాశ్మీర్ విషయంలో గత రెండు మూడేళ్లలోను ఐ. రా. స. పరిశీలకులు కొందరు జోక్యం కల్గించుకున్నమాట నిజమేగాని పూర్తిగా సేరాకోరణ చేయడాన్ని నెహ్రూ ఖండించారు. కొన్ని అభ్యంతరకర విషయాలు తమ దృష్టికి లేగా తమచర్య తీసుకున్నామని కొందరిని ఉపసంహరించారనీ నెహ్రూ చెప్పారు.

కొందరు సభ్యులు సూచించినట్లు ఆసియా ఆఫ్రికా దేశాల సమావేశానికి తాను ముముఖంగా లేనని నెహ్రూ అన్నారు.

"విశ్వరాజ్యసమితి ప్రమేయం లేకుండా కాశ్మీర్ సమస్యను ప్రజాతంత్రంగా పరిష్కరించుకోడానికి వీలైన పరిస్థితులను భారతదేశం కల్పించవలసిన ఈసభ విధి అని తెలియజేస్తున్నది" అని పశ్చిమ బెంగాల్ సభ్యుడు త్రిదిబ్ కుమార్ తెచ్చిన సవరణ వీగిపోయింది.

ఫ్రెంచి సామ్రాజ్య యూనియన్‌లో వియత్నాం స్వాతంత్ర్యం గురించి సన్నాహాలన్నీ పూర్తిచేసి సుభావేవై వియత్నాం సమస్య సమావేశపరచేందుకు ఒక తేదీ ప్రకటించాలని.

శ్యామప్రసాద్ మరణ పరిస్థితులపై విచారణ

ప్రజాసభలో డాక్టర్ కట్జూ నిరాకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

శ్రీనగర్‌లో డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ మరణించిన పరిస్థితులనుగురించి విచారణజరిపించాలన్న డిమాండ్‌ను నేడు ప్రజాసభలో దేశవ్యవహారాల మంత్రి డాక్టర్ కట్జూ నిరాకరించారు.

శ్యామప్రసాద్ మరణ పరిస్థితులపై విచారణ జరిపించాలని అధికాంశ ప్రాయంగా హిందూమహాసభ అధ్యక్షుడు శ్రీ యన్. సి. చటర్జీ నేడు ప్రజాసభలో ప్రతిపాదించారు.

డాక్టర్ కట్జూ ప్రసంగిస్తూ శ్యామప్రసాద్ ముఖర్జీ మరణంపట్ల తన సంతాపాన్ని తెలియజేశారు. అయితే ఆయన మరణించినపరిస్థితులను గురించి శాంతంతో, ఓపికతో పరిశీలించవలసిందిగా సభవారిని అభ్యర్థించారు. శ్యామప్రసాద్ మరణించిన పరిస్థితులన్నీ పూర్తిగా తెలుసుకునేందుకు ఇక్కడ రాజకీయ వర్గాల్లో భావించబడుతోంది. రాయబారాలకు యింకా అవకాశం ఉండేట్లనే తీర్మానం చేయబడింది.

అయితే మరోవైపున కృపలానీ పార్టీ ప్రతిష్టను, తమ నిజాయితీని రుజువు పరచుకోనేందుకు వీలుగా పత్రికా విలేఖరులతో మాట్లాడారు.

ఒకపార్టీ సభ్యుడు మరొకపార్టీలో అనుబంధ సభ్యుడుగానూ, లేక స్వతంత్రుని హోదాలోగాని చేరడం అసంగతమైన విషయమన్నారు. ఒక వ్యక్తి స్వతంత్రుడైతే ఆతడు ఏపార్టీపట్ల తన విధేయతను కలిగిఉంటాడని ప్రశ్నించారు. అవసరమనుకుంటే ప్రకాశంగారుగానీ, మరొకరుగాని పార్టీని విడిచిపెట్టి కాంగ్రెసులోచేరడానికిగాని లేక మరొకటి చేయడానికి పూర్తిస్వేచ్ఛ ఉన్నదన్నారు. అయితే అలాంటివారితో తమ పార్టీ కాసు మాత్రంగానైనా సంబంధం ఉంచుకోడానికి వీలులేని విషయమన్నారు. ప్రకాశంగారికి కాంగ్రెసువారు చేసిన సూచనల్లాంటివి అసలు జరిగితే మనదేశ రాజకీయరంగమే కలుషితం కాగలదన్నారు. అంతకంటె నూటిగా మీకు ముఖ్యమంత్రి పదవిని కట్టబెడతాం మీ పార్టీని వదలి మా పార్టీలో చేరండని ప్రకాశంగారితో వారు చెప్పివుంటే బాగుండేదన్నారు.

అయితే 'కాంగ్రెసులో కలసి పార్టీ ప్రాతిపదికపై మిశ్రమ మంత్రివర్గం స్థాపించడానికి తాము సిద్ధంగా వున్నామంటూ; ప్రకాశంగారే నాయకుడు కావాలన్న మరకు తాము పిట్టమని చెప్పారు.

కార్యవర్గం తీర్మానంలో ప్రకాశంగారు అంగీకరించబడ్డారని కూడా కృపలానీ పత్రికలవారితో తెలిపారు.

కార్యవర్గం తీర్మానంపై వ్యాఖ్యానించడానికి ప్రకాశంగారు నిరాకరించారు. "ఏమి జరుగుతుందో వేచి చూడండి" అని మాత్రం అన్నారు.

దీనినిబట్టి కూడా రాయబారాలు తెరవెనుకకు సాగుతున్నట్లు, పార్టీ ప్రతిష్టను భంగపరచిన ప్రకాశంగారిచర్యను సరిదిద్దడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని కొందరు వూహించుకుంటున్నారు.

అయితే ముఖ్య మంత్రి పదవి విషయంలో ప్రకాశంగారి బలహీనతను పూర్తిగా తెలిసిన కాంగ్రెసు నాయకత్వం మరొక విధంగా భావిస్తున్నది. ప్రకాశంగారు చివరి నిమిషంలో కేవలం 'తిరుబాటుతనంతో' 'ప్రజా సోషలిస్టుపార్టీకి సలాం కొట్టడానికి ఏ మాత్రం వెనుదీయడని తెలుస్తోంది.

ఇండియా సుప్రీంకోర్టు అధికారం లేని ప్రదేశంలో శ్యామప్రసాద్ ముఖర్జీని డిటెయిన్ చేయడానికి ఇండియా - కాశ్మీర్ ప్రభుత్వాలు కలసిపూనుకొన్నాయని, ఇందులో "కుట్ర" ఇమిడిఉన్నదనీ శ్రీ చటర్జీ ఆరోపించారు.

ఆరోపణనుగురించి డాక్టర్ కట్జూ యిలా అన్నారు:

తాను జమ్మూవెడతానని, జమ్మూ ప్రవేశించకుండా నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ వాటిని తాను ధిక్కరించి మరీ వెడతానని డాక్టరు శ్యామప్రసాద్ పంజాబులో ఆనేకబోట్ల పత్రికావిలేఖరుల సమావేశంలో ప్రకటించినట్లు తేలాడు. ఆ సమయంలో ఢిల్లీలోనూ, జమ్మూలోనూ ఆందోళన సాగుతోంది. ఈ పరిస్థితులలో ఆయన జమ్మూ దర్శించడం శాంతి భద్రతలను కాపాడే దృష్ట్యా మంచిదికాదని కాశ్మీర్ ప్రభుత్వం ఆయనకు చెప్పడం సముచితం గానే ఉంటే. అలాంటి పరిస్థితుల్లో ఇండియా - కాశ్మీర్ ప్రభుత్వాలమధ్య "కుట్ర" ఉన్నదనీ, పరిస్థితిభావం ఉన్నదన్న ఆరోపణకు ఏ మాత్రం ఆధారంలేదు. డాక్టర్ ముఖర్జీకి సరియైన వైద్య సౌకర్యాలను కల్పించలేదనడంకూడా నిజంకాదు.

బజారు ధరలు

విజయవాడ, సెప్టెంబరు 18

(మధ్యాహ్నం Xo. 8-0)

ధాన్యం ధరలు

24 నెంబరు	క. 82-8-0
వంకసన్నాలు	30-8-0
12 నెంబరు	29-4-0
అప్పుర్లు	28-8-0
కుసుమ	28-0-0
కొణాపుకి	28-0-0

బియ్యం ధరలు

24 నెంబరు	72-0-0
వంకసన్నాలు	49-8-0
12 నెంబరు	65-8-0
అప్పుర్లు	65-8-0
కుసుమ	65-0-0
కొణాపుకి	65-0-0

అపరాల ధరలు

మినుములు 240 పౌ॥ క.	59-0-0
కందులు క.	41-0-0
పల్లపెసలు (మాగాణి)	47-0-0
పచ్చపెసలు 230 పౌ॥	44-0-0
పచ్చపెసలు (మెట్టవి)	43-4-0
సెనగలు (దేశవాళీ)	62-0-0
పంజాబు సెనగలు 205 పౌ	54-0-0
పనియాలు 90 పౌ॥	82-0-0
ఉలవలు	44-0-0
అలసందలు	41-8-0
వంచదార	95-4-0
మిర్చి మణుగు	85-0-0
వేరుశెనగ పప్పు 177 పౌ॥	88-0-0
,, నూనె మణుగు	22-14-0
,, కేక్ 160 పౌ॥	20-4-0
,, మడ్డిపిండి 160 పౌ॥	23-8-0
కొబ్బరికాయలు 1000 (కొత్త)	172-0-0
పాలకొల్లుని ,,	160-0-0
కొబ్బరినూనె డబ్బా	31-0-0
పసుపు పుట్టి	230-0-0
నంచులు 100	89-0-0

19—9—53

శ్రీ సరస్వతి
అవ్వయార్
(తెలుగు కామెంటరీతో)
మూడు ఆటలు

శేష్ మహల్
భారత్
వీరాయ్, ప్రేమనాథ్, ఉల్లాస్
3 వ వారం రెండు ఆటలు

శ్రీదుర్గాకళామందిరం
పాతాళభైరవి
యస్. టి. రామారావు, మాలతి
8 వ వార